# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
16-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 11

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## బ్లాక్‌మెయిల్ రాజకీయాలొద్దు

### పదవుల కోసం బెదిరిస్తే చూస్తూ ఊరుకోం

### మంత్రి పదవుల రచ్చపై సీఎం రేవంత్ సీరియస్

- భువనగిరి ఎంపీ చామల కిరణ్‌పై రేవంత్ ఆగ్రహం
- ఇష్టమొచ్చినట్లు మాట్లాడొద్దని హితవు
- నూతన మంత్రుల ఎంపిక బాధ్యత అధిష్ఠానానిదే
- హైకమాండ్ నిర్ణయమే ఫైనల్: సీఎం రేవంత్

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :

మంత్రివర్గ విస్తరణ అంశంలో కొందరు ఆశావహ ఎమ్మెల్యేలు చేస్తున్న బహిరంగ ప్రకటనలపై సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సీరియస్‌గా స్పందించారు. పదవుల కోసం పార్టీని, అధిష్ఠానాన్ని బ్లాక్ మెయిల్ చేస్తే సహించేది లేదని, అలాంటి వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అద్దంకి దయాకర్‌కు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏదో ఓ పదవి ఇవ్వాలి.. ఇన్నాళ్లు అతను ఓపికతో ఉన్నారు కాబట్టే ఎమ్మెల్సీ పదవి వరించిందని తెలిపారు.

మిగతా 2లో

## నోవాటెల్ హోటల్ లిఫ్ట్‌లో టెక్నికల్ సమస్య

- ఓవర్‌లోడ్‌తో కిందకు దిగిపోయిన లిఫ్ట్
- లిఫ్ట్‌లో సిఎం తదితరులతో ఓవర్‌లోడ్
- ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న సిబ్బంది

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది.



## కాకరేపుతోన్న మంత్రివర్గ విస్తరణ

### టి.కాంగ్రెస్‌లో మంత్రి పదవుల చిచ్చు

### హస్తం పార్టీకి సరికొత్త తలనొప్పులు





- సహనం కోల్పోతున్న మంత్రి పదవి ఆశావహులు
- అధిష్ఠానంపై బహిరంగ విమర్శలు
- మంత్రి పదవికి అడ్డుపడుతున్న వారిపై ఫైర్
- జానారెడ్డిపై నిప్పులు కక్కిన రాజగోపాల్‌రెడ్డి
- హామీ మేరకు పదవి ఇవ్వాల్సిందేనని పట్టు
- నేనూ అర్హుడినేనంటున్న మల్‌రెడ్డి రంగారెడ్డి
- బాలునాయక్‌కు శంకర్‌నాయక్‌తో చెక్!
- కుటుంబానికి ఒకే మంత్రి పదవి రూలేమీలేదు: పీసీసీ చీఫ్



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మంత్రివర్గ విస్తరణ వ్యవహారం కాక రేపుతోంది. ఓవైపు పరిపాలనలో సవాళ్లను ఎదుర్కొంటూ, ప్రత్యర్థి పార్టీల విమర్శలను తిప్పికొట్టేందుకు తంటాలు పడుతున్న రేవంత్ ప్రభుత్వానికి కేబినెట్ విస్తరణ అంశం మరింత సంకటంగా తయారైంది. మంత్రివర్గ విస్తరణ ఇప్పుడు, అప్పుడు, సంక్రాంతికి, ఉగాదికి అంటూ కాంగ్రెస్ హైకమాండ్ నుంచి లీకులు రావడంతో ఆశావహుల్లో ఆశలు రేకెత్తాయి.

మిగతా 2లో



## పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

- ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టం
- రజతోత్సవ సభకు రాకుండా బెదిరింపులు
- వేధించే నాయకులు, అధికారులను వదలబోం
- సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు

మిగతా 3,9లో

## నిబంధనలను ఉల్లంఘించే మిల్లర్లను ఉపేక్షించం

- ధాన్యం సకాలంలో మద్దతు ధరలకు కొనాల్సిందే
- ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

## జగన్ మెడకు మరో ఉచ్చు!

### ఏపీలో లిక్కర్ స్కామ్ ప్రకంపనలు

### ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు మించిన కుంభకోణం



- రూ.3వేల కోట్లకు పైగా పోగేసినట్టు ఆరోపణలు
- ఎంపీ కృష్ణదేవరాయలు ఫిర్యాదుతో విచారణ
- దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- కింగ్‌పిన్ రాజ్‌కసిరెడ్డికి సిట్ నోటీసులు
- హైదరాబాద్‌లోని ఇళ్లు, ఆఫీసుల్లో సోదాలు
- వైసీపీ హయాంలో కసిరెడ్డి ఐటీ సలహాదారు
- ప్రస్తుతం పరారీలో ఉన్న కసిరెడ్డి
- దర్యాప్తు కసిరెడ్డి దగ్గరే ఆగుతుందా? జగన్ దాకా వెళ్తుందా?
- కేజ్రీవాల్ మాదిరి వైసీపీ అధినేతకు చుట్టుకోనుందా?

క్రైమ్ మిర్రర్, అమరావతి బ్యూరో

ఏపీలో లిక్కర్ స్కామ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో కసిరెడ్డి ద్వారా తీగ లాగి డొంక కదిలించాలన్నది కూటమి ప్రభుత్వం ప్రయత్నం. అందుకే సిట్‌ను రంగంలోకి దించింది. ఆ డొంక జగన్ వరకు వెళ్తుందా? మిథున్‌రెడ్డితో ఆగిపోతుందా? అన్నది తేలాల్సి ఉంది.

మిగతా 2లో

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు మించి ఏపీలో మద్యం కుంభకోణం జరిగిందన్నది ఆరోపణ. దీన్ని వైసీపీ నుంచి టీడీపీలో చేరి ఎంపీగా గెలిచిన లావు శ్రీకృష్ణదేవరాయులు బయటపెట్టారు. ఏపీ లిక్కర్ స్కామ్‌పై విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కేంద్ర సంస్థలు వచ్చేలోపు రాష్ట్రం పరిధిలో సిట్‌ను ఏర్పాటు చేసి స్కామ్‌కు సంబంధించిన గుట్టు బయటపెట్టాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో సిట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. లిక్కర్ స్కామ్‌లో కింగ్‌పిన్‌గా భావిస్తున్న రాజ్‌కసిరెడ్డిని టార్గెట్ చేసింది. విచారణకు హాజరుకావాలని ఆయనకు నోటీసులు ఇచ్చింది.



## మే 2న అమరావతి రానున్న ప్రధాని మోడీ

### మంత్రులు పనితీరు మార్చుకోవాల్సిందే

### కేబినేట్ భేటీ తరవాత మంత్రులతో చంద్రబాబు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి పునఃనిర్మాణంపై

మిగతా 2లో

## లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

### మాజీ ఎంపి విజయసాయికి సిట్ నోటీసులు





# కాకరేపుతోన్న మంత్రివర్గ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం ఆరు ఖాళీల్లో కనీసం ఐదు, లేదంటే అరింటినీ భర్తీ చేసేలా సామాజిక సమీకరణలతో కసరత్తులు చేశారన్న టాక్ వినపబడింది. దీంతో పాటు జిల్లాలకు సమాన ప్రాతినిధ్యం, రాజకీయంగా లాభించే అంశాలను బేరీజు వేసి కాంగ్రెస్ హైకమాండ్ అతికష్టం ఈ వ్యవహారాన్ని పూర్తిచేసినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఏప్రిల్ మొదటి వారంలో విస్తరణ ఉంటుందని ప్రచారం జరిగినా, చివరి నిమిషంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు తమకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనంటూ ఉమ్మడిగా అధిష్ఠానాన్ని డిమాండ్ చేయడంతో విస్తరణకు బ్రేక్ పడింది. వారికి తోడుగా అటు నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నేత కె.జానారెడ్డి సైతం రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందేనని అధిష్ఠానానికి లేఖ రాయడంతో కాంగ్రెస్ హైకమాండ్ పునరాలోచనలో పడిందని సమాచారం. ఏడాదిన్నరగా సహనంతో ఎదురుచూసిన ఆశావహులు మరోసారి విస్తరణ వాయిదా పడటంతో మండిపడుతున్నారు. తమకు మంత్రి పదవులు రాకుండా మోకాలడ్డుతున్నారంటూ బహిరంగ విమర్శలకు తెర తీశారు.

### అడ్డుపడుతున్న వారిపై ఆశావహుల ఫైర్ !

మంత్రివర్గ విస్తరణపై ఆశలు పెట్టుకున్న వారిలో ప్రధానంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యే కె.ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్యే గడ్డం వివేక్, నిజామాబాద్ జిల్లా నుంచి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఉన్నారు. రంగారెడ్డి జిల్లాకు అవకాశం ఇవ్వకుంటే తాను రాజీనామాకు వెనుకాడేది లేదంటూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పార్టీ అధిష్ఠానానికి హెచ్చరికలు కూడా చేశారు.

### హామీ మేరకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే !

రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలంటూ జానారెడ్డి లేఖ రాయడం వెనుక తనకు మంత్రి పదవి ఇవ్వకుండా అడ్డుకునే కుట్ర ఉందని రాజగోపాల్ రెడ్డి ఆదివారం చౌటుప్పల్‌లో ఫైర్ అయ్యారు. 30 ఏళ్లు మంత్రి పదవి అనుభవించిన జానారెడ్డికి రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వాలని ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అంటూ నిలదీశారు. జానారెడ్డి దృతరాష్ట్రుడి పాత్ర పోషించి, తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నాడని తీవ్రంగా ధ్వజమెత్తారు.

ఒకే ఇంట్లో యూసుఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్ ఇద్దరు అన్నదమ్ములు క్రికెటర్లుగా ఉన్నప్పుడు, ఒకే ఇంట్లో ఇద్దరు మంత్రులు ఉంటే తప్పేంటని రాజగోపాల్ తన అసంతృప్తిని, అసహనాన్ని బహిరంగంగా వెళ్లగక్కారు.

ఇదిలా ఉంటే భువనగిరి ఎంపీ సీటు గెలిపిస్తే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ అధిష్ఠానం హామీ ఇచ్చిందని, మహబూబ్ నగర్, హైదరాబాద్, మెదక్ జిల్లాల్లో ముఖ్యమంత్రికి, మంత్రులకు ఇన్‌చార్జి బాధ్యతలు ఇస్తే ఎంపీలను గెలిపించలేదు. కానీ ఒక ఎమ్మెల్యేగా తాను భువనగిరి ఎంపీని గెలిపించాను' అని రాజగోపాల్ రెడ్డి ఉద్ఘాటించారు. రాజగోపాల్ అంటే గల్లా ఎగరేసుకొని ఉంటాడే తప్ప అడుక్కునే స్థాయిలో ఉండడని.. ఇక తనకు ఓపిక నశించిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం జిల్లాలో 9 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చారని, 11 మంది ఎమ్మెల్యేలు గెలిచిన నల్లగొండకు ముగ్గురు మంత్రులు ఎందుకు ఉండకూడదని సూటిగా ప్రశ్నించారు. తాను ఢిల్లీలో పైరవీ చేసే రకం కాదని ఆయన స్పష్టం చేశారు.

### రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యేలు !

రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలకు భువనగిరి, నకిరేకల్ ఎమ్మెల్యేలు వేదిక మీదనే మద్దతు పలకడం విశేషం. అయితే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా జానారెడ్డి లేఖ రాసి అడ్డుకున్నారన్న విమర్శలను జానా అనుచరుడు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఖండించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 14 ఎమ్మెల్యే స్థానాలున్న నేపథ్యంలో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని జానారెడ్డి లేఖలో సూచించారన్నారు. లేఖలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వొద్దని ఎక్కడా రాయలేదని స్పష్టం చేశారు. జిల్లాకు మూడు మంత్రిపదవులు ఇస్తామంటే ఎవరు వద్దంటారని ప్రశ్నించారు.

### కుటుంబానికి ఒకే మంత్రి పదవి రూల్ ఏమీలేదు ! పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

ఒక కుటుంబం నుంచి ఒక్కరికే మంత్రి పదవి రావాలని రూల్ ఏం లేదని పీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా క్షేత్రంలో పనిచేసే వారు ప్రజల మన్ననలు పొందినప్పుడు ఒక కుటుంబం నుండి ఎంత మంది అయినా మంత్రులు కావొచ్చన్నారు. అవకాశాలు ఎంతమందికి ఇవ్వాలి..ఎవరికి ఇవ్వాలన్నది సమిష్టిగా పార్టీ నిర్ణయిస్తుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేయడం ఇక్కడ గమనార్హం.

### హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం లేదా?

గ్రేటర్ హైదరాబాద్‌లో కోటి జనాభా ఉండగా మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు మంత్రి పదవి ఇచ్చేందుకు సుప్రీంకోర్టు కేసు అడ్డు వస్తుందనే భావనలో అధిష్ఠానం ఉన్నట్టు తెలుస్తున్నది. అయితే హైదరాబాద్‌పై ఇతర జిల్లాలకు చెందిన మంత్రుల పెత్తనం ఏంటని గ్రేటర్ కార్యకర్తలు మండిపడుతున్నారు. వద్దన్నా వినకుండా సికింద్రాబాద్ ఎంపీ స్థానం నుంచి తనను నిల్చోబెట్టి జేబులు ఖాళీ చేయించారని, మంత్రి పదవి ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని దానం నాగేందర్ మండిపడుతున్నారు.

### బాలూ నాయక్‌ను అడ్డుకునేందుకు శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీ !

లంబాడా కోటాలో దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్‌కు మంత్రి పదవి వస్తుందని గమనించిన జానారెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి చెప్పి నల్లగొండ డీసీసీ ప్రెసిడెంట్ శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీ పదవి ఇప్పించారని జిల్లాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. బాలూ నాయక్‌ను రాజకీయంగా అణగదొక్కేందుకే శంకర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చారంటున్నారు. ఈ నెల మొదటి వారంలో జరగాల్సిన మంత్రివర్గ విస్తరణ గ్రూపు రాజకీయాలతో అటకెక్కిందనే వాదనలు ఉన్న తరుణంలో ఇప్పుడు బహిరంగంగా విమర్శలు, ప్రతి విమర్శలు సాగుతుండటంతో మంత్రి వర్గ విస్తరణ ఎప్పటికి అయ్యేనో అన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### నాకు అన్యాయం చేస్తారా ?

మరోవైపు మంత్రివర్గంలో తనకు చోటు లేకుంటే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసినట్లవుతుందని, తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే కె.ప్రేమ్ సాగర్ రావు హెచ్చరించారు. ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, వివేక్ సోదరులు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీని వీడిపోయి, ఎన్నికలకు ముందు మళ్లీ పార్టీలో చేరి ఇప్పుడు మంత్రిపదవులు కావాలంటున్నారని మండిపడ్డారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జిల్లాలోని ఆదివాసీలకు, పార్టీ కార్యకర్తలకు ఊపిరిగా నిలిచిన తనకు అన్యాయం చేస్తారా? పదేళ్లు పార్టీని కాపాడుకొచ్చిన తనకు మీరిచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నలు గుప్పించారు. తనకు అన్యాయం చేస్తే భరిస్తాగానీ, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఆదివాసీ, దళితులు, మైనార్టీల గొంతునొక్కే ప్రయత్నం చేస్తే భరించేది లేదని, మాట ఇచ్చిన మేరకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని, లేదంటే దేనికైనా సిద్ధమేనంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు.

# బ్లాక్‌మెయిల్ రాజకీయాలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఏ నియోజకవర్గానికి వెళ్లినా అక్కడి ఎమ్మెల్యేను మంత్రి పదవి రాబోతోందని మాట్లాడుతున్నారని, అలాంటి వ్యాఖ్యలు సరికాదని చామలపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. రోజుకొకరిని మంత్రిగా నువ్వే ప్రకటిస్తున్నావు, ఇది మంచి పద్ధతి కాదంటూ కిరణ్‌కు చురకలంటించారు. మంత్రుల ఎంపిక హైకమాండ్ చేతిలో ఉందని, ఇప్పటికే నిర్ణయం జరిగిపోయిందని తెలిపారు.మంత్రివర్గ విస్తరణపై నాయకులు మాట్లాడేదంతా రికార్డవుతోందని సీఎం రేవంత్ హెచ్చరించారు. ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదన్నారు. ఏ ఒక్క ఎమ్మెల్యే సోషల్ మీడియాను వాడుకోవడంలేదని, ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే ఎమ్మెల్యేలు ఖండించకుండా ఏం చేస్తున్నారని నిలదీశారు. చాలామంది ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని, వీకెండ్ రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. అయితే సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణపై బహిరంగంగా మాట్లాడరాదంటూ చేసిన హెచ్చరికలు పరోక్షంగా ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, మల్ రెడ్డి రంగారెడ్డిలను ఉద్దేశించి చేసినవేనని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# జగన్ మెడకు మరో ఉచ్చు!

(మొదటి పేజీ తరువాయి)



కానీ ఆయన స్పందించకపోవడంతో ఒత్తిడి పెంచేందుకు హైదరాబాద్‌లోని ఆయన ఇళ్లు, ఆఫీసులపై రైడ్స్ చేశారు. కీలక సమాచారం కూడా రాబట్టినట్టు సమాచారం. మరోవైపు కసిరెడ్డి పరారీలో ఉన్నారు. ఆయన కోసం సిట్ బృందాలు గాలిస్తున్నాయి.ఏపీలో రూ.3వేల కోట్ల మేర లిక్కర్ స్కామ్ జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. వైసీపీ హయాంలో ఐటీ సలహాదారుగా ఉన్న కసిరెడ్డి ఎక్కువగా లిక్కర్ వ్యాపారంపైనే ఫోకస్ చేశారట. నెలకు రూ.60కోట్ల ముడుపులు మూట్టగట్టుకున్నారట. ఆ డబ్బుతో పలు ఆస్పత్రుల్లో ఇన్వెస్ట్‌మెంట్స్ చేశారట. బినామీ పేర్లతో సినిమా రంగంలో కూడా పెట్టుబడులు పెట్టారట. కూతురి పేరు మీద ఇన్ఫ్రా కంపెనీ కూడా పెట్టినట్టు సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. ఇప్పుడు కసిరెడ్డితో మొదలైన దర్యాప్తు ఎక్కడికి వెళ్లి ఆగుతుందోనన్న దానిపై ఏపీ రాజకీయాల్లో హాట్‌హాట్ చర్చ జరుగుతోంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కూడా తీగ లాగితే డొంక కదిలినట్టు అప్పటి సీఎం అరవింద్ కేజ్రీవాల్ వరకు వెళ్లింది. ఇప్పుడు ఏపీలో కూడా అదే పరిస్థితి వస్తుందా? ఈ కేసులో ఇప్పటికే ఎంపీ మిథున్‌రెడ్డిపై కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ తీగకు సంబంధించిన డొంక ఎవరి దగ్గర ఆగుతుంది. స్కామ్ వైసీపీ హయాంలో జరిగింది కాబట్టి వైఎస్ జగన్ వరకు చేరుతుందా? లేదా మిథున్‌రెడ్డితోనే ఆగుతుందా? అన్నది చూడాలి.

# మే 2న అమరావతి రానున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

పరత్యేక దృష్టిసారించింది.. ఇప్పటికే పలు రకాల పనులకు సీఆర్డీఏ అథారిటీ, ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాయి.. అయితే, గతంలో అమరావతి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ.. ఇప్పుడు, అమరావతి పునఃనిర్మాణానికి కూడా రాబోతున్నారు.. మే 2వ తేదీన అమరావతిలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన కొనసాగనుంది.. అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోడీ పర్యటన ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు తెలిపారు.. మూడేళ్లలో శాశ్వత సచివాలయం, అసెంబ్లీ , హైకోర్టు, రహదారులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు ఇంఛార్జ్ మంత్రుల పర్యటనల్లో మూడు పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.. రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలన్న సీఎం. సూర్యఘర్ పథకం అమలు మరింత వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు.. వచ్చే నెల 2వ తేదీన ఏపీకి ప్రధాని నరేంద్ర మోడీ వస్తారని ఈ సందర్భంగా మంత్రులకు వివరించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, కేబినెట్ భేటీ– ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కొన్ని విషయాల్లో ఎన్నిసార్లు చెప్పినా మార్పు రాదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. తిరుపతిలో గోవుల మృతిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాన్ని తిప్ప కొట్టడంలో మంత్రులు వైఫల్యం చెందారని మండిపడ్డారు.



దేశంలో ఎక్కడా అమలు చేయలేని సంక్షేమ కార్యక్రమాలు మనం అమలు చేస్తుంటే.. ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు విఫలం అవుతున్నారని దుయ్యబట్టారు.. జిల్లాలు యూనిట్‌గా తీసుకొని పార్టీ.. ప్రభుత్వం.. మంత్రులు సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలన్నారు.. అంతేకాదు.. ఎన్నిసార్లు చెప్పినా మంత్రుల తీరిలో మార్పు రావడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు.. వ్యక్తిగత కార్యదర్శులు, వోఎస్‌డీలు చేస్తున్న తప్పులు ప్రభుత్వంపై పడుతున్నాయి.. వాటిని సరిదిద్దుకోవాలని హెచ్చరించారు సీఎం చంద్రబాబు.

# నోవాటెల్ హోటల్ లిఫ్ట్‌లో టెక్నికల్ సమస్య

హైదరాబాద్ నోవాటెల్ హోటల్‌లో రేవంత్ రెడ్డి ఎక్కిన లిఫ్ట్ ఓవర్‌లోడ్ కారణంగా సాంకేతకి సమస్య ఏర్పడింది. ఓవర్ వెయిట్‌తో ఉండాల్సిన ఎత్తు కంటే లిఫ్ట్ లోపలికి దిగిపోయింది. సీఎం ఎక్కిన లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో లిఫ్ట్ మొరాయించింది. ఓవర్ వెయిట్ కారణంగా ఉండాల్సిన ఎత్తు కంటే లోపలికి దిగిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, సెక్యూరిటీ– సిబ్బంది లిఫ్ట్‌ను ఓపెన్ చేసి వేరే లిఫ్ట్‌లో సీఎంను కిందకు పంపించారు.దీంతో సీఎం రేవంత్ రెడ్డి సహా అధికారులు, సిబ్బంది ఆందోళన చెందారు. ఏం జరుగుతుందో అర్థంకాక కాసేపు అయోమయానికి గురయ్యారు. అనంతరం పెద్ద ప్రమాదం ఏమీ లేదని తెలుసుకుని లిఫ్ట్ నుంచి బయటకు వచ్చేశారు. అనంతరం మరో లిఫ్ట్‌లో ముఖ్యమంత్రిని అధికారులు తరలించారు. సీఎల్పీ సమావేశం సందర్భం హోటల్ వద్దకు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్‌లు, కొంతమంది ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికి హోటల్ లోపలికి తీసుకెళ్లారు. అయితే పైఅంతస్తుకు వెళ్లే క్రమంలో 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో రేవంత్ రెడ్డితోపాటు 13 మంది ఎక్కారు. దీంతో లిఫ్ట్ ఉండాల్సిన స్థానం కంటే కిందికి కుంగిపోయింది. వెంటనే అలారం మోగడంతో అధికారులు, హోటల్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు. హుటాహుటిన లిఫ్ట్ వద్దకు పరుగులు పెట్టారు. అనంతరం సీఎం సహా అందరినీ లిఫ్ట్ నుంచి బయటకు తీసుకువచ్చారు. అనంతరం మరో లిఫ్ట్‌లో సమావేశం జరుగుతున్న సెకండ్ ఫ్లోర్‌కు తీసుకెళ్లారు. రేవంత్ రెడ్డి ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో ఎమ్మెల్యేలు, అధికారులు, హోటల్ సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి త్రుటిలో ప్రమాదం తప్పింది.

# లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

### మాజీ ఎంపి విజయసాయికి సిట్ నోటీసులు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు– చేసుకుంది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 18వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. విజయవాడ సీపీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. గతంలో లిక్కర్ స్కామ్ కేసుపై సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సాక్షిగా వాంగ్మూలం ఇచ్చేందుకు రావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు.ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బంధువు, వైసీపీ ప్రభుత్వ ఐటీ– సలహాదారు రాజ్ కసిరెడ్డి కోసం పోలీసులు, సిట్ అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. విచారణకు హాజకావాలని హైకోర్టు చెప్పినా.. ఆదేశాలను లెక్కచేయకుండా కసిరెడ్డి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం నాడు ఏకకాలంలో 15 చోట్ల సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు చేశారు. అలాగే అతని బంధువులు, స్నేహితులు, ఆత్మీయుల ఇళ్లలోనూ సోదాలు చేశారు.ఏక్తా హైట్స్, కసిరెడ్డి భార్య డైరెక్టర్‌గా ఉన్న అరేటి ఆస్పత్రి, అలాగే అతని అత్త ఇంట్లోనూ దాడులు నిర్వహించారు. మద్యం కుంభకోణంలో ప్రతి నెలా రూ.60 కోట్ల చొప్పున ఐదేళ్లపాటు– దాదాపు రూ.3 వేల కోట్లు– వసూలు చేయడంలో కసిరెడ్డి ప్రధాన ప్రాతధారిగా ఉన్నట్లు– అధికారులు గుర్తించారు. ఈ మేరకు విచారణ హాజరుకావాలని కోరగా.. ఇటీ–వల హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ చుక్కెదురు కావడంతో తప్పించుకుని తిరుగుతున్నాడు. మరోవైపు అతను దేశం విడిచి పారిపోకుండా అధికారులు లుక్ అవుట్ నోటీ–సులు సైతం జారీ చేశారు.



## నేటినుంచి జపాన్ పర్యటనకు సిఎం రేవంత్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటన కు బయల్దేర నున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం సీఎం వెంట వెళ్లనున్నారు. ఏప్రిల్ 16 నుంచి 22 వరకు తెలంగాణ ప్రతినిధుల బృందం జపాన్ లో పర్యటించనుంది. టోక్యో, మౌంట్ ఫుజి, ఒసాకా, హీరోషిమా లో ముఖ్యమంత్రి బృందం పర్యటించనుంది. ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ను ప్రారంభిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశానికి చెందిన ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, పలువురు ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం సమావేశ మవుతుంది. రాష్ట్రంలో పెట్టు-బడులు, పారిశ్రామిక సాంకేతిక సహకారంపై ప్రధానంగా చర్చలు జరుపనున్నారు.

# అటకెక్కిన మొక్కల పెంపకం

## ఎక్కడా కానరాని నర్సరీల హడావిడి.. సామాజిక అడవుల బాధ్యతను విస్మరించిన మంత్రి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో చేపట్టిన హరితహారం మంచి ఫలితాలు ఇచ్చింది. అయితే అందులో మంచిచెడులను విశ్లేషించి ముందుకు సాగాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా ఎక్కడా ఆ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. మొక్కలను నాటాలని సోషల్ ఫారెస్ట్, ఈజీఎస్ శాఖల అధికారులు దృఢనిశ్చయంతో గతంలో పనిచేశారు. కోతులు వాపస్ పోవాలన్న కెసిఆర్ నినాదాం కూడా బాఆనే పనిచేసింది. కానీ ఇప్పుడు అలా జరగడం లేదు. మానవజాతి మనుడగకు చెట్లు సజీవసాక్ష్యం. వృక్షాలు అంతరించడం వల్లనే సరైన వర్షాలు కురువడం లేదని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. వరుణ దేవుడు కరుణించడంతో చాలాచోట్ల నాటిన మొక్కలు జీవం పోసుకున్నాయి. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇది నిరంతరాయంగా కొనసాగాలి. దీనికి పెద్దపీట వేయాలి. హరితహారాన్ని ఒక మహోత్తర ఉద్యమంగా ముందుకు తీసుకెళ్ళాలని కెసిఆర్ సన్నాహాలు చేసారు. మొక్కలు నాటించి ఈజీఎస్ కూలీల ద్వారా నాటిన మొక్కల చుట్టూ రక్షణ కంచెలు సైతం ఏర్పాటు



చేయడానికి సన్నాహాలు చేసారు. గత హరితహారంలో పాఠశాల, ప్రభుత్వ దవాఖాన, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరుపట్టేలా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో వివిధ శాఖల ఆధ్వర్యంలో పండ్లు, పూలు, అటవీ, మిశ్రమ జాతి మొక్కలతో ఇతర మొక్కల పెంపకాన్ని చేపట్టింది. వన విభాగం కింద ఒకటి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నర్సరీలను నెలకొల్పి మొక్కల పెంపకం చేపట్టారు. ఈ నర్సరీల్లో పండ్ల విభాగంలో జామ, ఉసిరి, నిమ్మ, బొప్పాయి, కర్జూరా, ఫ్లవరింగ్, సాధారణ మొక్కలు కానుగ, చింత, నీలగిరి, కుంకుడు, వెదురు, వంటి మొక్కలు పెంచారు. నర్సరీలో ఉన్న మొక్కలకు నీరుపట్టి బతికించేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకుంటూ, ఆయా నర్సరీ బాధ్యులకు ఎప్పటి కప్పుడు సూచనలు ఇస్తూ, వాటిని సందర్శిస్తూ, మొక్కల ఎదుగుదల తీరును పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభం కాగానే జూలైలో కార్యక్రమం ప్రారంభం అయ్యేది. కానీ అటవీశాఖ మంత్రిగా కొండా సురేఖ అడవుల రక్షణ పెంపకంపై ఎక్కడా శ్రద్ధ పెట్టడం లేదు. నిరంతరాయంగా మొక్కలు పెంచే విధంగా కార్యాచరణ చేయడం లేదు. దీంతో మొక్కల పెంపకం అటకెక్కింది.

## అమరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**మందకృష్ణ మాదిగ కు యావత్ మాదిగ జాతి రుణపడి ఉంది.**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు.**

**ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ**



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన అమరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ నేత సతీష్ మాదిగ అన్నారు. జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని షెడ్యూల్ కులాల వర్గీకరణ జీవో ఆమోదం తెలిపిన సందర్భంగా గ్రామ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు కు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో అమల్లోకి తెచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటం నెరవేరింది అన్నారు. యావత్ మాదిగ జాతిరుణపడి ఉంటుందన్నారు.మాదిగ మాదిగ ఉప కులాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీలం లక్ష్మి నరసయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క గంగారం, దీకొండ ప్రేమ్ నాథ్, నీలం గంగాధర్, నక్క లక్ష్మణ్,కల్లపల్లి గంగారం, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోండి

### రైతులకు ఎమ్మెల్యే వివేక్ సూచన

మంచిర్యాల,ఏప్రిల్15(ఆర్ఎన్ఎ): రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకొని మద్దతు ధర పొందాలని కాంగ్రెస్ సీనియర్ నేత, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ సూచించారు. మంగళవారంచెన్నూర్ మండలంలోని ముత్తరావు పల్లె గ్రామంలో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు- చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన ముచ్చటించారు. రైతుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనే రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా బలపడుతున్నారని ఈ సందర్భంగా రైతులు ఎమ్మెలకు వివరించారు. రైతులు అందరికీ 500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చొరవతోనే.. మూడు సార్లు సీసీఐ పత్తి కొనుగోళ్ళ నిలిపివేసిన మళ్ళీ ప్రారంభించి రైతుల కష్టాలను దూరం చేశారని కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి

**స్త్రీ సమ్మిట్ కార్యక్రమంలో భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశం లభించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులుకు ఫ్రీ రుణాలు ఇస్తున్నామని చెప్పారు. స్వయం సహాయక గ్రూపులకు రూ. 20 వేల కోట్లకు పైగా లోన్లు ఇస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ తాజ్ దక్కన్ హోటల్ లో నిర్వహించిన స్త్రీ సమ్మిట్ 2.0 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు భట్టీ-. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ- కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రారంభించి డిప్యూటీ సీఎం.. మహిళా సాధికారత కోసమే స్త్రీ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒకవైపు స్త్రీలను దేవతలుగా చూస్తేనే మరోవైపు కంట్రోల్ చేయాలనే ప్రయత్నం తరతరాలుగా జరుగుతూనే ఉందని అన్నారు. హిందూ కోడ్ బిల్లుతోనే మహిళా సాధికారత ప్రారంభం అయ్యిందని, అంబేద్కర్ వల్లే మహిళలకు హక్కులు లభించాయని గుర్తు చేశారు. మహిళలకు వారతసత్వ హక్కులు లభించాయని తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఫ్రీ బస్ స్కీం సక్సెస్ ఫుల్ గా నడుస్తోందని అన్నారు డిప్యూటీ- సీఎం. సోలార్ నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించామని, దీంతో సోలార్ నిర్వహణలో మహిళలకు భాగస్వామ్యం లభించిందని అన్నారు.



## పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

(మొదటి పేజీ తరువాయి)

**కామారెడ్డి,(క్రైమ్ మిర్రర్):** ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు- తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు-కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు శుభవార్త

**తొలివిడతలో 12 మందికి చెక్కుల పంపిణీ**




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల కలను సాకారం చేసే దిశగా మరో అడుగు వేసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి విడతలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం 12 మంది లబ్ధిదారులకు లాంఛనంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రూ. 20.19 కోట్లను 2,019 మంది లబ్ధిదారులకు విడుదల చేశారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మొదటి విడతలో 70,122 ఇళ్లను మంజూరు చేసిన ప్రభుత్వం, ఇందులో బేస్‌మెంట్ నిర్మాణం పూర్తి చేసుకున్న 2,019 మందికి ఈ నిధులను అందించింది. ఇప్పటివరకు 13,500 ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేసుకున్నాయి. ఈ పథకం ద్వారా

పేదలకు సొంత ఇల్లు అనే కలను సులభతరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని తెలిపారు. బేస్‌మెంట్, గోడలు లేదా శ్లాబ్ నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులు అధికారుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదు. మీరే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే, డబ్బులు నేరుగా మీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ వినూత్న విధానం లబ్ధిదారులకు సమయం ఆదా చేయడమే కాక, నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేస్తుందని అంటున్నారు. ఇళ్ల నిర్మాణం విషయంలో కొన్ని మార్గదర్శకాలను కూడా మంత్రి వివరించారు. లబ్ధిదారులు కనీసం 400 చదరపు అడుగులు, గరిష్టంగా 600 చదరపు అడుగుల లోపు ఇంటిని నిర్మించుకోవాలి. ఇది లబ్ధిదారులకు సౌకర్యవంతమైన, సమర్థవంతమైన గృహాలను అందించడంలో సహాయపడుతుందని పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లక్షలాది కుటు-ంబాలకు సొంత ఇల్లు అనే కలను సాకారం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కారు పనిచేస్తోంది. ఈ పథకం రాష్ట్రంలో గృహ నిర్మాణ రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తుందని, లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అంతా ఆశిస్తున్నారు.

## గణపవరం శ్రీ వరవర రంగనాయక స్వామి వారి ఘనంగా కళ్యాణ మహొత్సవాలు

**దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల లక్ష్మా రెడ్డి**

**కోదాడ : ఏప్రిల్ 15 (క్రైమ్ మిర్రర్):** కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక స్వామి స్వామి వారి కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ రంగనాయక స్వామి కళ్యాణ మహొత్సవాన్ని అంగరంగ వైభవం నిర్వహిస్తూ ఎటువంటి కలహాలకు తావులేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంటామని స్వామివారి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. దేవాలయం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలు, ట్రాక్టర్ రివర్స్ టర్నింగ్ పోటీలు, మరియు రెండు రోజులు రికార్డింగ్ డాన్సులు ఏర్పాటు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ పోటీలలో విజేతలుకు దేవాలయ చైర్మన్ కమిటీ సభ్యులు వారి చేతుల మీదుగా విజేతలకు నగదు రూపంలో బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా దేవాలయ చైర్మన్ కమిటీ సభ్యుల తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇర్ల సీతా రామ రెడ్డి, సింగిరెడ్డి సుమన్ రెడ్డి, ఇర్ల నారపు రెడ్డి,కామిశెట్టి నరసింహారావు, కతం శ్రీనివాసరెడ్డి, ఓరుగంటి సత్యనారాయణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఎడిటోరియల్



# ప్రధాని కాకుండా అడ్డుకున్నదెవరు?

రాజ్యంగ పరిషత్తు సభ్యుడిగా, మంత్రివర్గ సభ్యుడిగా అంబేద్కర్ చేసిన కృషి అనన్య సామాన్యమైనది. ఆయన రాజ్యంగ భారాన్నంతా ఒక్కడే తన భుజస్కంధాలపై మోసాడు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా అంబేద్కర్ విశేషంగా శ్రమించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. నాటి కేంద్రమంత్రి టి.టి కృష్ణమాచారి ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ 'రాజ్యాంగ రచనా సంఘంలో నియమితులైన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో వుండి పోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుందనటంలో ఏలాంటి సందేహం లేదన్నాడు. కేంద్ర మంత్రిమండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబరులో మంత్రి పదవికి రాజీనామా చేశాడు. ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుడుతూ అంబేద్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రొవిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్దా అండ్ కార్ల్ మార్క్స్', 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశాడు. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడిగా పేరొందారు. అంబేద్కర్ స్మృతికి నివాళులర్పిస్తూ, ఆ మహనీయునికి ' భారతరత్న ' అవార్డును భారత ప్రభుత్వం ప్రకటించింది. ఇక లోతుల్లోకి వెళితే.. అంబేద్కర్ ఎదుర్కొన్న వర్ణవివక్ష అంతాఇంతా కాదు. ఆయన జీవితమే అనుభవ పాఠంగా మారింది. స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్‌ను ప్రధానిని చేసివుంటే దేశ పరిస్థితి మరోటా ఉండేది. గాంధీ సైతం ఈ విషయంలో అంబేద్కర్‌ను పక్కన పెట్టారనే చెప్పాలి. నెహ్రూ ప్రభావంతో ఆయన సుభాస్ చంద్రబోస్‌ను, స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్‌ను పక్కన పెట్టారు. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు. బాలగంగాధర్ తిలక్ గనుక అంటరానివాడుగ పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండేవాడు కాదంటాడు. అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశాడు. అంటే ఆనాడు అంబేద్కర్ కులతత్వవాదుల బాధను ఎంతగా అనుభవించాడో దీన్ని బట్టి తెలుసుకోవచ్చు. అయితే అంటరాని వారుగా చూడబడుతున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజ బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని అటువంటి వారిని ఇతర వర్ణాల వారందరూ గౌరవించాలని పేర్కొన్నారు. ఇలా కుల, అంటరానితన సమస్యకు గాంధీ సామాజిక, సాంస్కృతిక పరిష్కారం చూపగా అంబేద్కర్ ఈ విషయంలో గాంధీతో విభేదించాడు. ఎందుకంటే దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో ఈనాడు చూస్తున్నాం. దీనిని ఆనాడే అంబేద్కర్ మహాశయుడు ఊహించి ఉంటాడు. అందుకే ఆనాడే గాందీతో అంబేద్కర్ విభేదించాడు. నిజానికి ఆనాడే గాంధీ చిత్తశుద్ధితో ప్రయత్నం చేసివుంటే ఇవాళ సమాజం ఇంకెంతో ముందుకు..అంటే అంబేద్కర్ ఆశించిన విధంగా పోయి వుండేది. గాంధీజీతో అనేక విషయాలలో విభేదించినా తాను మతం మారదలచు కున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానినే ఎన్నుకుంటానని ప్రకటించాడు. బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూచానన్నాడు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు ఊపిరిపోసింది. నిజానికి ఆయన అనుభవించిన కులవివక్ష కారణంగానే పట్టుదలతో సమాజంలో ముందుకు రాగలిగాడు. ఆయన అనుసరించిన లేదా ప్రవచించిన మార్గం సాకారం కావాలంటే దళితుల కు అధికారం దక్కాలి. వారు ధైర్యంగా పాలకులుగా నిలబడగలగాలి. అగ్రవర్ణాల పెత్తనంలో వారు మగ్గినంత కాలం ఈ దేశంలో కులవ్యవస్థ పోదు. కులరహిత సమాజం కోసం గట్టిగా పోరాడాలి. భారత సమాజంలో ఇంకా కులవ్యవస్థను ప్రోత్సహించే చర్యలకు మంగళం పాడాలి. అప్పుడే ఆర్థిక అసమానతలు లేని భారత్ ఉద్భవిస్తుంది. అదే అంబేద్కర్‌కు మనమిచ్చే నివాళి అవుతుంది.

# అంబేద్కర్ ఆశయాలరకు తూట్లు!

**అంబేద్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు.**




చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేద్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేద్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేద్కర్ పేరును వాడుకుంటున్నారు. నిజంగానే మనం అంబేద్కర్ మహానుభావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేద్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమనాతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లానుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేద్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేద్కర్ పేరు ఉచ్చరించ కుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేద్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్ధరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేద్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య

అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మొహాన పడేసి దళితజన ఉద్ధరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబంధు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా.. ఓహో అంటూ కాలం గడుపు తున్నారు. దళిత ఉద్ధరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి.అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేద్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేద్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేద్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం. కులరహిత సమాజం సాధించగలం.

# నేడు సంఘసంస్కర్త వీరేశలింగం పంతులు జయంతి

## వితంతు పునర్వివాహం కోసం పోరాడిన మహానుభావుడు



**కం**దుకూరి వీరేశలింగం పంతులు ఎన్నో సామాజిక రుగ్మతలను నిలదీశారు. వాటిని అడ్డుకున్నారు. ప్రజల్లో ఉన్న మూఢాచారాలను నిలదీసారు. తనవంతుగా సంస్కరణలతో ముందుకు సాగారు. వింతతు వివాహాలను ప్రోత్సహించి సమజాంలో ఆడపిల్లలకు రోణగా నిలిచారు. వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16 న రాజమండ్రిలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించారు. వీరి పూర్వీకులు ఇప్పటి ప్రకాశం జిల్లా లోని కందుకూరు గ్రామం నుండి రాజమండ్రికి వలస వెళ్ళడం వలన వారికి ఈ ఇంటి పేరు స్థిరపడిపోయింది. ఆయన సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. సాహితీ వ్యాసారంగంలో ఎక్కువగా కృషి చేసాడు. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడుగా ప్రసిద్ధి. వీరేశలింగం స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు కూడా. అంటరాని కులాలకు చెందిన పిల్లలను కూడా చేర్చుకుని మిగతా పిల్లలతో కలిపి కూర్చోబెట్టేవాడు. వారికి ఉచితంగా చదువు చెప్పడంతో పాటు పుస్తకాలు, పలకా బలపాలు కొనిచ్చేవాడు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేయటమే కాకుండా ఎన్ని కష్టాలెదురైన ఆచరణలో పెట్టాడు. వీరేశలింగానికి నాలుగేళ్ళ వయసులో తండ్రి చనిపోయాడు. పెదతండ్రి, నాయనమ్మల పెంపకంలో అల్లారుముద్దుగా పెరిగాడు. ఐదో యేట బడిలో చేరి, బాలరామాయణం, ఆంధ్ర నామ సంగ్రహం, అమరం, రుక్మిణీ కళ్యాణం, సుమతీ శతకం, కృష్ణ శతకం మొదలైనవి నేర్చుకున్నాడు. పన్నెండో యేట రాజమండ్రి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు చదువులో చేరాడు. చిన్నప్పటినుండి, అన్ని తరగతులలోనూ, ప్రథమ శ్రేణిలోనే ఉండేవాడు. తన పదమూడో యేట బాపమ్మ (కందుకూరి రాజ్యలక్ష్మమ్మ) అనే ఎనిమిదేళ్ళ అమ్మాయితో బాల్యవివాహ మయింది. పెరిగి పెద్దయ్యాక వీరేశలింగం ఇటువంటి దురాచారాల నిర్మూలనకే కృషి చేసాడు. చదువుకునే రోజుల్లో కేశుబ్ చంద్ర సేన్ రాసిన పుస్తకాలు చదివి ప్రభావితుడయ్యాడు. విగ్రహారాధన, పూజలు మొదలైన

వాటి మీద నమ్మకం తగ్గడమే కాక, దయ్యాలు, భూతాలు లేవనే అభిప్రాయానికి వచ్చాడు. ప్రజలకు అది నిరూపించడానికి అర్ధరాత్రి శ్మశానానికి వెళ్ళేవాడు. ఉపాధ్యాయుడిగా పిల్లలకు పాఠాలతో పాటు, సంఘ సంస్కరణ భావాలను బోధించాడు. సమాజంలోని దురాచారాలపై తన భావాలను వ్యాప్తి చెయ్యడానికి 1874 అక్టోబరులో వివేకవర్ధని అనే పత్రికను ప్రారంభించాడు. ఆంధ్ర దేశంలో బ్రహ్మసమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేసాడు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పనిచేసాడు. ఆయన 130 కి పైగా గ్రంథాలు వ్రాసాడు. అన్ని గ్రంథాలు వ్రాసిన వారు తెలుగులో అరుదు. రాజశేఖర చరిత్ర అనే నవల, సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఆయన రచనలలో ప్రముఖమైనవి. అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. బడి పిల్లల కొరకు వాచకాలు వ్రాసాడు. స్వీయ చరిత్ర వ్రాసాడు. ఆంధ్ర కవుల చరిత్రను కూడా ప్రచురించాడు.

# ఈ నంది అవార్డ్ నా కస్టమర్ దేవుళ్ళకే అంకితం

## ఈ అరుదైన గౌరవం దక్కడం నాకెంతో సంతోషంగా ఉంది.. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ బొంగర్ల శ్రీనివాస్






**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** ఈ నంది అవార్డ్ నా కస్టమర్ దేవుళ్ళకే అంకితమని, ఈ అరుదైన గౌరవం దక్కడం నాకెంతో సంతోషంగా ఉందని ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ బొంగర్ల శ్రీనివాస్ అన్నారు.. ఈనెల 13న(ఆదివారం) హైదరాబాద్ రవీంద్ర భారతిలో జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్, ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం ఆధ్వర్యంలో ఉగాది మరియు మహనీయుల స్పెషల్ అవార్డు-2025 కార్యక్రమంలో గద్దర్ కుమార్తె వెన్నెలక్క, జూపాల కృష్ణారావు, డాక్టర్ శ్రీనివాస రాజు ల చేతుల మీదుగా జాతీయ బంగారు నంది అవార్డును నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పరిధిలోని కుక్కడం గ్రామానికి చెందిన ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ బొంగర్ల శ్రీనివాస్ కు అందజేశారు... ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... ముందుగా నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రులకు జీవితకాలం రుణపడి ఉంటా, 25 సంవత్సరాల పైగా నేను ఫోటోగ్రాఫర్ గా నేటి వరకు కొన్ని వేల శుభకార్యాలను చిత్రీకరించడం జరిగింది. నా ఫోటోగ్రాఫర్ ప్రతిభను గుర్తించి జాతీయ బంగారు నంది అవార్డు ను అందుకున్నందుకు గర్వపడుతున్నానని తెలిపారు. అదేవిధంగా నా జీవితంలో మరువలేని రోజు ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం అని సంతోషంగా భావిస్తున్నాను అన్నాడు. ఈ నంది అవార్డ్ నా కస్టమర్ దేవుళ్ళకే అంకితం, ఎందుకు అంటే నేను ఈ స్థాయిలో ఉండడానికి కారణం నా కస్టమర్లే అందుకే నా కస్టమర్ దేవుళ్ళందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లూరి ఫౌండేషన్ అధినేత శ్రీనివాస రాజు, వెన్నెల తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్ పర్సన్ దైవజ్ఞ శర్మ, డాక్టర్ పద్మిని దేవి, రామకృష్ణ గౌడ్, ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ఆఫ్ కమిటీ తదితరులు పాల్గొన్నారు..



# గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాలో ఆరోగ్యలక్ష్మి భోజనం చేయాలి

**చిట్యాల ఏప్రిల్ 15(క్రైమ్ మిర్రర్):** చిట్యాల మండలం నేరడ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మేకల వెంకటేశ్వరరావు, ఎం ఎల్ హెచ్ పి భవాని పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలకు వెయ్యి రోజులో తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఇచ్చే ఆహార పదార్థాలు తీసుకోవాలని అలాగే ఆకుకూరలు కూరగాయలు పండ్లు పాలు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వీటి ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. ప్రతి గర్భిణీ 10 నుంచి 12 కేజీల బరువు పెరగాలని తెలిపారు గర్భిణీ స్త్రీలు అంగన్వాడి ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి భోజనము చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ,కారోబార్ ముషం శ్రీనివాస్,అంగన్వాడీ టీచర్లు పి అలివేలు మంగ,వి సుజాత,కే జ్యోతి,కే నాగరాణి,ఆశా వర్కర్లు వి సైదమ్మ,వి నాగమణి,బి వసంత, గర్భిణీ స్త్రీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ అమిత్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు, హాస్టల్ బాలికలకు బెడ్ షీట్లు పంపిణీ



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ తన పుట్టినరోజును సమాజహిత దృక్పథంతో ప్రత్యేకంగా జరుపుకున్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేసి, వారితో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పాఠశాలకు ఏదైనా అవసరం ఉంటే నా వంతుగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాను," అని పేర్కొన్నారు. ఇక పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు అవసరమైన బెడ్ షీట్లు అందజేశారు. ఈ హుందా చర్యలు విద్యార్థుల్లో ఆనందాన్ని కలిగించాయి. అనంతరం సబ్ కలెక్టర్ అమిత్‌కు శాలువాతో సన్మానించడంతోపాటు, కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎన్. హరిబాబు, మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్, ఆర్ఐ సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధు, హాస్టల్ వార్డెన్ సావిత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# తాహాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన

**మాడ్గుల ఏప్రిల్ 15 (క్రైమ్ మిర్రర్):** మాడ్గుల మండలంలోని గిరికొత్తపల్లి గ్రామానికి చెందిన అనుముల నర్సిరెడ్డి,మనోహర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం తాహాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరి కొత్తపల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 219 లో 7.09 గుంటల వ్యవసాయ భూమి గత కొన్ని సంవత్సరాల నుండి ఖరీజు ఖాతాగా ఉండగా సంబంధిత రెవెన్యూ అధికారులు గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రొహి బిటెడ్ లో పెట్టారు. ఆ భూమి గత కొన్ని సంవత్సరాలుగా మా వంశస్థులం సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాం. గతంలో మా తండ్రులు కల్లు మామూలలు పట్టి ఆబ్కారి శాఖకు బాకీ ఉన్నందువలన సర్వేనెంబర్ 219,220లో ఉన్న భూమిని ఆబ్కారి శాఖ వారు పలుమార్లు వేలం వేయగా మా భూమి కొనడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఆ భూమిని మరల మాకే అప్పగించగా ఆబ్కారి శాఖకు బాకీ ఉన్న మొత్తం డబ్బులు చెల్లించాం. కానీ వారు ఎన్ఓసి ఇవ్వనందువలన ఆ భూమి రికార్డులలో ఖరీజు ఖాతగానే నమోదయి ఉన్నట్టు వారు వివరించారు. ఈ భూమిపై మేము కోర్టును ఆశ్రయించగా కోర్టులో కేసు నడుస్తున్నట్టు వారు చెప్పారు. ఇన్ని రకాలుగా తిరకాసు ఉన్న భూమిని మాడ్గుల తాసిల్దార్ అవేమి పట్టించుకోకుండా అదే గ్రామానికి చెందిన కాసాని కృష్ణారెడ్డి,కాసాని శ్రీనివాస్ రెడ్డి,కాసాని లక్ష్మమ్మ,ధోణం ప్రభాకర్ రెడ్డి లకు ఆ భూమికి సంబంధం లేని వ్యక్తులకు 3:00 ఎకరాలు పట్టా చేసినట్టు వారు ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత ఉన్నత అధికారులు చొరవ చూపి మాకు తగు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ విషయంపై తాసిల్దార్ వినయ్ సాగర్ ను పలుమార్లు చరవాణిలో వివరణ కొరకు సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.




# టోల్ డబ్బులు అడిగినందుకు సిబ్బందిపై ప్రభుత్వ ఉద్యోగి దాడి



గండిపేట్(క్రైం మిర్రర్): టోల్ డబ్బులు అడిగినందుకు టోల్ సిబ్బందిపై ఓ ప్రభుత్వ ఉద్యోగి దాడి చేసిన సంఘటన రాజేంద్రనగర్‌లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్%-%17 వద్ద విధులు నిర్వహిస్తున్న టోల్ సిబ్బంది, టోల్ కలెక్షన్ చేస్తూ ఉండగ ఉదయం 10.20 నిమిషాలకు రాజేంద్రనగర్ ఎగ్జిట్ వద్ద కారు ఏపీ22ఏఎం2277లో రంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న హుస్సేన్ సిద్ధిఖి తన ఐడీ కార్డు చూపించి టోల్ మినహాయింపు ఇవ్వమడని కోరాడు. సంబంధిత డిపార్ట్మెంట్‌కు మినహాయింపు లేకపోవడంతో డబ్బులు చెల్లించాలని వాహనాన్ని ఆపి డబ్బులు అడిగాడు. టోల్ సిబ్బందిని వాహనాన్ని ఆపుతావా అంటూ టోల్‌గేట్ సిబ్బందిపై సదరు ప్రభుత్వ ఉద్యోగితో పాటు ఇతరులు దాడి చేశారు. అక్కడ ఉన్న తోటి సిబ్బంది వారిని ఆపేందుకు ప్రయత్నిం చేసినా పిడుగుల వర్షం కురిపించారు. ఉద్యోగం విధిలో భాగంగా డబ్బులు అడిగినందుకు నానా రాద్ధాంతం చేస్తున్న ఆ ప్రభుత్వ ఉద్యోగిని వెంటనే విధుల నుంచి తొలగించాలని దాడి చేసిన టోల్ సిబ్బందికి క్షమాపణ చెప్పాలని సిబ్బంది డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

## అధికారులను నిలదీసిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి




గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజా సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని అధికారులను నిలదీసిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప లక్ష్మీగూడ, దుర్గానగర్ కాలనీలలో స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. భూగర్భ డ్రై నేజీ వ్యవస్థ, ఆర్‌జీకే బ్లాక్ ప్రహారీ గోడ నిర్మాణ పనులు దెబ్బతిన్నాయని, మ్యాన్‌హోల్స్ కవర్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు పెరిగిపోతున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న చిన్న సమస్యలు అధికారులు పట్టించుకోకపోవడంతో అవి పెద్దగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తున్నాయన్నారు. అదే విధంగా ఎంటమాలజీ సిబ్బందికి దోమల నివారణ కోసం ఫాగింగ్, ఆయిల్ బాల్స్‌ను వేయాలన్నారు. చెత్త పేరుకుపోకుండా శానిటేషన్ పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో జలమండలి మేనేజర్ రేణుక, జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, డివిజన్ అధ్యక్షులు అడికే జనార్ధన్, బబ్లు, మన్మోహన్‌రెడ్డి, సచిన్, శ్రావణ్, పాండుయాదవ్,పూజ, నందిని, శంకర్‌రెడ్డి, శేఖర్, రాకేష్, శానిటేషన్ ఎస్‌ఎఫ్‌ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది

## కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (క్రైమ్ మిర్రర్) :** రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్లో మంగళవారం రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణ సమితి పేరుతో డివిజన్లో వందలాది మంది కార్యకర్తలతో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమం ఇంచార్జ్ ఉజ్మా షకీరా మాట్లాడుతూ కొన్ని పార్టీలు తమ ప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని మార్చాలనీ చూస్తున్నాయన్నారు. ఈ కుట్రను తిప్పికొడతామన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్పదైన రాజ్యాంగం మనదని అలాంటి రాజ్యాంగాన్ని మార్చాలనుకోవడం ఆత్మహత్యా సదృశమన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 బుధవారం 16-4-2025

# జర్నలిస్ట్ రాపోలు లింగస్వామి కి ఉగాది పురస్కారం

చండూరు, క్రైమ్ మిర్రర్: తెలుగు జర్నలిస్ట్ ల సంక్షేమ సంఘం ప్రతి సంవత్సరం ఉగాది పురస్కారాలను పలు విభాగలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జర్నలిస్ట్ లకు అవార్డుల ప్రదానం చేస్తుంది. (2024-2025)సంవత్సరానికి గాను ఈ అవార్డుల జాభితాను టి జె ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తాజాగా ప్రకటించారు. ఈ సంవత్సరానికి గాను రెండు తెలుగు రాష్ట్రాల్లో అర్హులైన పలువురు జర్నలిస్టుల 100 మంది పేర్లను ప్రకటించగా నల్గొండ జిల్లాకు చెందిన జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త రాపోలు లింగస్వామిని మనవీయ కోణాన్ని ఆవిష్కరించిన జర్నలిస్ట్ గా ఎంపిక చేయడం జరిగింది. విజయవాడ లో తుమ్మలపల్లి కలక్షేత్రంలో తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ (మాజీ) హాజరై నిర్వాహకులతో కలిసి రాపోలు లింగస్వామి కి ఉగాది పురస్కారం, ప్రశంశ పత్రం, 5000 రివార్డు, శాలువా తో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విలువలరో కూడిన పాత్రికేయులకు సమాజంలో ఎల్లప్పుడూ గౌరవం ఉంటుందన్నారు.అప్పట్లో తాను కూడా పాత్రికేయు రంగంలో పనిచేసిన అనుభవాలతో కూడిన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.పాత్రికేయ రంగం పై ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలల్లో విలువలతో కూడిన ఉత్తమ జర్నలిస్ట్ లకు ఉగాది పురస్కారం తో సత్కరించిన తెలుగు జర్నలిస్ట్ ల సంక్షేమ సంఘం భవిష్యత్లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాక్షించారు. సామాన్య మధ్య తరగతి కుటుంబం లో పుట్టిన రాపోలు లింగస్వామి హైదరాబాద్ లో జర్నలిస్ట్ గా పని చేస్తూనే ఆర్ టి ఐ,



సామజిక కార్యకర్తగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తన వంతు నిరంతరం కృషి కి ఫలితంగా గతంలో పలు అవార్డులు, ప్రముఖుల నుండి ప్రశంసలు, సమాజంలో తన కంటూ ఒక ప్రత్యేకత ను చాటుకుంటున్న రాపోలు లింగస్వామి కి తాజగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ జర్నలిస్ట్ ల జాభితాలో మానవీయ కొణాన్ని ఆవిష్కరించిన జర్నలిస్ట్ గా ఉగాది పురస్కారం ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ (మాజీ)చేతుల మీదుగా అందుకోవడం తో అతని సేవలను గుర్తు చేస్తూ పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

## మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ: మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలోని వేప చెట్టుకు టవల్ సహాయంతో ఉరివేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. మృతుడు సుమారు 30-35 సంవత్సరాల వయస్సు గలవాడిగా పోలీసులు గుర్తించారు.ఘటనపై సమాచారం అందించిన పశువుల కాపరి, రైల్వే స్టేషన్ మాస్టర్కు తెలియజేయగా, స్టేషన్ సిబ్బంది మిర్యాలగూడ రూరల్ పోలీసులకు మధ్యాహ్నం 1 గంటకు సమాచారం అందించారు.రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య మాట్లాడుతూ, మృతుడు రెండు మూడు రోజుల క్రితమే ఆత్మహత్య చేసుకున్నట్టు భావిస్తున్నామని తెలిపారు. మృతదేహం వద్ద నుండి ఏప్రిల్ 12 తేదీతో ఉన్న సికింద్రాబాద్ నుంచి సెరామ్ (కర్ణాటక)కు చెందిన రైల్వే టికెట్ లభ్యమైంది.మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్ట్మార్టం నిమిత్తం మార్చురీకి పంపించినట్టు పోలీసులు తెలిపారు.గమనించదగిన విషయమేమంటే, మృతుని ఇప్పటి వరకు ఎవ్వరూ గుర్తించలేదు. ఆయనను గుర్తించిన వారు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ (ఫోన్: 8712670189), సీఐ (ఫోన్: 8712670151)లకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరుతున్నారు.

## మార్కండేయనగర్‌లో వీధిదీపాలకు మరమ్మత్తులు



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజల ఇబ్బందులను తెలుసుకోని వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని మార్కండేయనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడం రమేష్ అన్నారు. కాలనీలో గత కొన్ని రోజులుగా వీధిలైట్లు వెలగకపోవడంతో ఆయన అధికారుల దృష్టికి తీసుకువెళారు. ఈ నేపథ్యంలో మంగళవారం స్రీట్ లైట్స్ రిపేర్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని తెలుసుకోని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారమే ఆరోగ్యానికి పునాది

**ఎంపీడీఓ శేషగిరి శర్మ**

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: పౌష్టికాహారమే ఆరోగ్యానికి పునాది అని మిర్యాలగూడ మండల ఎంపీడీఓ ఎం. శేషగిరి శర్మ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అన్నారం సెక్టార్ టేక్యాతండాలో ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి. నార్మల్ డెలివరీకి అనుకూలంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి" అని అన్నారు.అన్నారం సెక్టార్ సూపర్వైజర్ ఎస్. రాధిక మాట్లాడుతూ, "తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి, వారికి తగిన పోషకాహారాన్ని అందించాలి. తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల గురించి తల్లులకు అవగాహన కల్పించాలి" అని తెలిపారు.ఈ సందర్భంగా అన్నారం సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు వివిధ రకాల ఆహార పదార్థాలతో పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎపిఓ ఎం. కళావతి, అంగన్వాడీ టీచర్లు కమల, కవిత, ఝాన్సీ, ఆశావర్కర్లు లక్ష్మి, సునీత, పంచాయతీ కార్యదర్శి తాహెరా సుల్తానా, గ్రామస్తులు, తల్లులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన సేవలే నా లక్ష్యం

**మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ ప్రజలకు మరింత పటిష్టమైన సేవలు అందించడమే తన లక్ష్యమని సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. మంగళవారం ఆయన జన్మదినం సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, తాను బాధ్యతలు చేపట్టిన ఏడున్నర నెలల కాలంలో ప్రజల అవసరాలు, ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు సకాలంలో సేవలందించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. మిర్యాలగూడ డివిజన్‌కు మంచి పేరు తీసుకురావడం కోసం అందరూ సమష్టిగా పని చేయాలన్నారు.జన్మదిన వేడుకల్లో పలువురు జర్నలిస్టులు పాల్గొని సబ్ కలెక్టర్‌కు శు భాకాంక్షలు తెలిపారు. డైమండ్ చెస్ అకాడమీ, నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ డైమండ్ మాషెట్టి శ్రీనివాస్ కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదుద్దీన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పూలమాలలు వేసి, శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో డిఏఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు ఎన్. హరిబాబు (మిర్యాలగూడ), జవహర్ లాల్ (దామరచర్ల), సురేష్ (మాడుగులపల్లి), ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు ఎండి. అస్లాం, రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య, మంద సైదులు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో ఈదురుగాలతో వర్షం

చండూరు, క్రైమ్ మిర్రర్ : చండూరులో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులు, వడగండ్లతో వర్షం పడింది. దీంతో మీతో సరఫరాకు అంతరాయం ఏర్పడింది. టౌన్ లో రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండడంతో డ్రైనేజీ అసంపూర్తిగా ఉండిపోయింది. దీంతో కస్తాల ఎక్స్ రోడ్ తో పాటు కొన్నిచోట్ల వరద నీరు నిలిచిపోయింది. అలాగే డ్రైనేజీలు సిసి రోడ్డు లేని శివారు కాలనీలు పాత బజార్లో వర్షం నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడ్డారు.






## కాల్వ రమేష్‌కు దళిత రత్న అవార్డు

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ శివాజీనగర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కాల్వ రమేష్‌కు దళిత రత్న అవార్డు దక్కింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దళిత రత్న అవార్డుల ప్రధాన ఉత్సవం రవీంద్రభారతీలో జరిగింది. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి దళిత రత్న అవార్డును ప్రధానం చేశారు. ఆయన మాట్లాడుతూ తాను చేసే సేవా కార్యక్రమాలను గుర్తించి దళిత రత్న అవార్డు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. రానున్న రోజుల్లో మరింత కృష్టపడి పని చేస్తానన్నారు.

## హైదర్‌గూడలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహం పునప్రారంభం



గండిపేట్(క్రైం మిర్రర్): అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని పునరుద్దరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ చెన్నై కేంద్రం అఖిల భారత సహ సంయోజన్ ధర్మ జాగారం ఏలే శ్యామ్‌కుమార్ హజరైయ్యారు. గతంలో హైదర్‌గూడ గ్రామంలో పర్జలందరూ కలిసి 1973లో సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. 52 ఏళ్ల తరువాత మళ్లి ఈ విగ్రహాన్ని పునరుద్దరణ చేసి అధునాతన హంగులను దిగ్గి ప్రారంభించడం జరిగిందని నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరరావు, ఎన్.మల్లారెడ్డి, ఎం.కొమురయ్య, ఎం.నర్సింహ్మా, అశోక్, శేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, జయానంద్‌రెడ్డి, గంగిడి సురేందర్‌రెడ్డి, వనం శ్రీరాములు, బండారు నారాయణ, మ్యాడం మధుసుధన్, ఎన్.రమేష్, కాశీపతిగౌడ్, నరోత్తంరెడ్డి, పుల్లరెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎస్.ధశరథ్, విజయ్, కె.కృష్ణ, వనం నర్సింహ్మా, యూత్ అధ్యక్షులు సులిగే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ రజతోత్సవ సభ విజయవంతానికి
# బిఆర్ఎస్ నేతల సన్నాహక సమావేశం

“బిఆర్ఎస్ట్ తిరిగి అధికారంలోకి వస్తుంది” %-% కార్తీక్ రెడ్డి ధీమా

కార్తీక్ రెడ్డి నేతృత్వంలో నాయకుల సమీక్ష సమావేశం ఘనవిజయం

బిఆర్ఎస్ ప్రభుత్వమే రానుంది” కార్యకర్తల్లో కార్తీక్ రెడ్డి ఆత్మవిశ్వాసం

పార్టీ విజయమే లక్ష్యం %-% కార్తీక్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్న నేతల ప్రతిజ్ఞ





**గండిపేట్:(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ నివాసంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాజేంద్రనగర్ ఇన్‌చార్జ్ పి. కార్తీక్ రెడ్డి అధ్యక్షత వహించారు. పార్టీ కార్యకర్తల నుంచి ఈ సమావేశానికి విశేష స్పందన లభించింది. ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు హాజరయ్యే కార్యకర్తలు, ప్రజలకు కలగవచ్చే అసౌకర్యాల నివారణపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. సభ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పి. కార్తీక్ రెడ్డి నాయకులకు సూచనలు, మార్గదర్శకాలు ఇచ్చారు. రాజేంద్రనగర్ నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు హాజరై, సీఎం కెసిఆర్ ప్రసంగాన్ని వినాలి. ఆయన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనందరిది,అని కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన అధికారులను వదిలే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా పి. కార్తీక్ రెడ్డిని రాజేంద్రనగర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిపించడమే తమ లక్ష్యమని నాయకులు ఏకకంఠంతో నినదించారు. ఈ కార్యక్రమంలో ఎస్. వెంకటేష్, నోముల రాము యాదవ్, రమేష్ ముదిరాజ్, అక్కెం రఘు యాదవ్, లక్ష్మీరాజ్, బండ రాజేష్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, మైసిరెడ్డి, అరుణ్ ముదిరాజ్, శ్రీను, అప్ప రాజు, సురేష్, ఎల్. రాజు, సరిత మహేష్ నేత, ఆర్. కుమార్, బాల్ రాజ్, బి. వెంకటేష్, దుర్గాప్రసాద్, వెంకటరమణ, అశోక్ కుమార్, సోమ సందీప్, సునీల్, కిషోర్, భూదేవి, అరుణ రెడ్డి, పుష్పమ్మ, మమత, అనిల్, బొంబాయి రవి, సింహాద్రి, రిషి తదితరులు పాల్గొన్నారు.



# పేరిణి నాట్య ఉచిత శిక్షణను సద్వినియోగించుకోవాలి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ భాష, సంస్కృతిని భావి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం శ్రీ మణిద్వీప ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో పేరిణి నాట్యం 40 రోజుల నాట్య శిక్షణ శిభిరాల పోస్టర్‌ను ఎమ్మెల్యే బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఐదవ వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ మణిద్వీప ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ భాష, సాంస్కృతిశాఖ పేరిణి నాట్యం 40 రోజుల నాట్యశిక్షణ శిభిరాలను హైదర్‌షాకోట్ జెడ్పీహెస్ ఎస్, ఎస్ఎంఎస్ఎం జెడ్పీహెచ్ ఎస్, కాళిమందిర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఆసక్తి కలిగిన వారు సద్వినియోగించుకోవాలని తెలిపారు.

## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి**

గండిపేట్(క్రైం మిర్రర్): బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యం రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రవీందర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ రాముడుయాదవ్, ఆర్గనైజషన్ సెక్రటరీ గంగని రవికుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ, సుధాకర్‌గౌడ్, వెంకటేష్, చంద్రశేఖర్, మహేష్, కీర్తికాంత్, మహేందర్, గోవర్ధన్, పెంటయ్య, ఇంతియాజ్, సందీప్, యాదగిరి, ఉదయ్, హరి, మాధవి, మల్లేశ్వరి, జ్యోతి, నాయకులు, కార్యకర్తలు



# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలి





గండిపేట్(క్రైం మిర్రర్): బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మంగళవారం మణికండలో ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమానికి సంబంధించిన నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అధ్యక్షతన నెక్నాంపూర్ కూడలి, పుప్పాలగూడ ఎల్ఐసీ కూడలి, మణికొండ పాత ఆంధ్రబ్యాంక్ కూడలి, మర్రిచెట్టు కూడలిలో జెండా కార్యక్రమాలు, తనంతరం ఉద్యమాల పురిటిగడ్డ ఓరుగల్లుగడ్డకు పయనమై హనుమకొండ సమీపంలోని ఎలకత్తూరి గ్రామ కూడలిలో జరుగు పార్టీ ఆవిర్భావ రజతోత్సవ ఉత్సవాలకు మణికొండ నుంచి ప్రైవేట్ బస్సులలో పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున తరలివెళనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్ట మీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి,బొమ్మ ఉపేందర్ రెడ్డి, అందె లక్ష్మణరావు, సంగం శ్రీకాంత్, మాల్యాద్రి నాయుడు, బొడ్డు శ్రీధర్, సుమనలిని తదితరులు పాల్గొన్నారు.

## స్లాట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్

**రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్ల నిరసన**




**గండిపేట్: క్రైమ్ మిర్రర్):** కొత్తగా ప్రవేశపెట్టిన స్లాట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు సోమవారం ఉదయం నిరసన తెలిపారు. పాత పద్ధతే కొనసాగించాలని, ప్రస్తుతం అమలవుతున్న స్లాట్ విధానం వల్ల వారికి తీవ్ర అసౌకర్యాలు కలుగుతున్నాయని వారు తెలిపారు. డాక్యుమెంట్ రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో పాల్గొన్న వారు, ప్రభుత్వ నిర్ణయం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్లాట్ విధానం వల్ల ప్రజలు, రైటర్లకు మధ్య నేరుగా పనిచేసే అవకాశం తగ్గిపోతోందని, ఇది తాము చేస్తున్న సేవలపై ప్రభావం చూపుతోందని తెలిపారు. ప్రతివారం గురువారం మరియు శనివారాల్లో తమ ఆఫీసులను మూసివేస్తామని వారు ప్రకటించారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె. నర్సింహులు గౌడ్, యాదగిరి, జీవం రెడ్డి, శర్మ, రఫీ, క్రాంతి కుమార్, ఖదీర్, రమేష్, సాయి నాథ్, పవన్, అస్లాం, ప్రభాకర్ రెడ్డి, బలరాం, జుబైర్, కస్యం మల్లేష్, శ్యామ్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**డిసిసి ఉపాధ్యక్షులు బొలుసుని భీంరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు**

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదేనని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి,కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు సూచించారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో గత 30 సంవత్సరాల నుండి మాదిగ, మాదిగ ఉపకులాల రిజర్వేషన్ పోరాటం నిరీక్షణను కాంగ్రెస్ ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున అమలు చేసిన సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. రిజర్వేషన్ అమలు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి శాసనసభ్యులు శ్రీ.టి రామ్మోహన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఎస్సీ వర్గీకరణ, భూభారతి నిర్ణయాలు చరిత్రత్మక నిర్ణయాలు అని వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాస్ రెడ్డి, పి భాస్కర్, శ్రీ బాలకృష్ణ,శ్రీ చంద్రయ్య,శ్రీ కొమ్ము శ్రీనివాస్, భరత్ కుమార్ రెడ్డి,కే నరహరి,సత్తయ్య పి బాబు,బి శ్రీనివాస్,కే.భాను తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188




# గిన్నిస్ బుక్ రికార్డులో చోటు దక్కించుకున్న దోమ మండల వ్యక్తి కే రాములు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రానికి చెందిన కే రాములు కిన్నిస్ బుక్ రికార్డులో చోటు దక్కించుకున్నాడు.గత కొన్ని సంవత్సరాలుగా వారు పట్టుదలతో కీబోర్డును మ్యూజిక్ నేర్చుకున్నాడు. హైదరాబాదులోని అంతర్జాతీయ హలెన్ మ్యూజిక్ స్కూల్ మేనేజ్మెంట్ కీబోర్డు ఈవెంట్ లో అవకాశం వచ్చింది. ఈ ఈవెంట్ లో గిన్నిస్ రికార్డుకు ఎనిమిది దేశాల నుంచి 1,046 మంది పేర్లు నమోదు చేసుకోగా ఏడాది పాటు ఆన్లైన్లో కీబోర్డు ప్లేయింగ్ లో శిక్షణ ఇచ్చింది. 2024 డిసెంబర్ 1వ తారీకున 1,046 మందికి ఒకే సమయంలో గంటపాటు ఆన్ లైన్ నాన్ స్టాప్ కీబోర్డు ప్లే ఈవెంట్ ను హలెన్ మ్యూజిక్ స్కూల్ వారు నిర్వహించారు. గిన్నిస్ బుక్ రికార్డులో చోటు కోసం ప్రోగ్రాములు పంపించారు. ఈ ప్రోగ్రాంలో కే రాములు ఎంపిక కావడం జరిగింది. వారు ఎంపిక అయినా సందర్భంగా గిన్నిస్ రికార్డ్ ప్రతినిధి ద్వారా రాములు సర్టిఫికెట్ను అందుకోవడం జరిగింది. గిన్నిస్ రికార్డు బుక్ లో కే రాములు పేరు నమోదు కావడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## వర్సిటీలో బియ్యం ఎగుమతి

# విధానంపై ఒక రోజు సదస్సు

### హజరైన పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి





గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్రం నుంచి తొలిసారి ఫిలిప్పీన్స్ కు బియ్యం ఎగుమతి అవుతున్న నేపథ్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బియ్యం ఎగుమతి విధానం అన్న అంశంపై మంగళవారం ఒకరోజు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే వరి ఉత్పత్తిలో ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ప్రస్తుత 2025-26 సంవత్సరంలో రాష్ట్రంలో సుమారుగా 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయిందని ఇది ఒక రికార్డు అని చెప్పారు. ఈ ఘనత రైతుల కృషి తో పాటు, అనుకూలమైన వాతావరణ పరిస్థితి, ప్రకృతి సహకారం, నూతన వరి రకాలు అందుబాటులో ఉండటం అని, ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రైతాంగాన్ని అభినందించారు. రైతాంగానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని సన్న రకాలకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ తో పాటు ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రజల స్థానిక అవసరాలకు, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ కోసం ఉద్దేశించిన బియ్యం, అలాగే కేంద్ర నిలువల కోసం సుమారు 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పోగా, 50 నుంచి 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రాష్ట్రంలో మిగులు ఉంటుందని ఆయన అన్నారు. ధాన్యం మార్కెట్ అన్వేషన్లో భాగంగా ఆగ్నేయ ఆసియా ప్రాంతంలోని ఫిలిప్పైన్స్ కు తెలంగాణ బియ్యాన్ని ఎగుమతి చేయడాన్ని సదావకాశంగా తీసుకొని ఆ ప్రభుత్వంతో నేరుగా అవగాహన ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏడాదికి 10 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని ఎగుమతి చేసే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. దొడ్డు రకాలలో ముఖ్యమైన ఐ. ఆర్-64 రకాలను రాష్ట్రంలో విస్తృతంగా సాగు చేయడం వీటికి ఫిలిప్పీన్స్ లో అధిక డిమాండ్ ఉందని తెలిపారు. వరి ఉత్పత్తిలో ఇటీవల రైతాంగంలో ఆదరణ పొందుతున్న నేరుగా విత్తె పద్ధతి రోజు విడిచి రోజు నీరు పెట్టే విధానం, తక్కువ రసాయనాలు కలిగిన వరి రకాలను ఉత్పత్తి చేయడంపై రైతులను ప్రోత్సహించాలని శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. అదేవిధంగా ఎగుమతికి అనుకూలమైన వరి రకాలను ఉత్పత్తి చేయడానికి రైతులకు తగిన ప్రోత్సాహకాలు, ఎగుమతి దారులకు విధానపరమైన ప్రోత్సాహకాలు ఇస్తామని ఆయన ప్రకటించారు. అధునాతన బియ్యం మిల్లులను ఒక డెమో రూపంలో ఆధునిక రైస్ మిల్లును వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసి రైతులకు, యువతకు శిక్షణ ఇచ్చి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ ఫిలిప్పీన్స్ దేశం ఎప్పటికీ దిగుమతి చేసుకునే దేశమేనని ఎన్నటికీ స్వయం సమృద్ధి సాధించే దేశం కాదు కాబట్టి తెలంగాణ బియ్యానికి అనుకూలమైన మార్కెట్గా గుర్తించి ఆ దిశగా మార్చుకున్నట్లయితే తెలంగాణలో పండుతున్న బియ్యం నిల్వలకు శాశ్వత పరిష్కారం దొరికినట్లేనని చెప్పారు. అంతేకాకుండా, ప్రభుత్వం వరి సేకరణ కేంద్రాల నుంచి బియ్యం ఎగుమతి దారులకు తరపున చేసినట్లయితే ప్రభుత్వానికి అయ్యే ఖర్చుకు సమానంగా ఔత్సాహికదారులకు ఇచ్చినట్లయితే ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండానే ఎగుమతులను ప్రోత్సహించే అవకాశం ఉంటుందని మంత్రి సూచించారు. అఖిలభారత రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బి కృష్ణారావు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు, ఆపేడా అధికారులు, రైతు నాయకులు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకు డాక్టర్ బలరాం, వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ దామోదర్ రాజు, వరల్డ్ ఫుడ్ ప్రైజ్ ఫౌండేషన్ అవార్డు గ్రహీత మరియు ఇటీవల విశ్వవిద్యాలయం నియమించిన యు జి సి ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ డాక్టర్ సమరెండు మహంతి ఎగుమతుల విధానం అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు.



## ఆదర్శ కాలనీ శ్రీ ఆభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సేవా భారతి కేంద్రంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్లు పంపిణి

**గండిపేట్:(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన భావన ఋషి కాలనీలో ఉన్న సేవా భారతీ కేంద్రంలో విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆదర్శ కాలనీ శ్రీ ఆభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు పాల్గొని, విద్యార్థులకు అందజేశారు. కమిటీ ప్రతినిధులు ఏర్వ కుమారస్వామి, దస బాలరాజ్ మాట్లాడుతూ, "విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉండాలంటే చిన్న సహాయాలు కూడా ప్రేరణగా మారతాయి. ఈ కార్యక్రమం ద్వారా వారికి స్వల్పంగా అయినా తోడ్పాటుగా నిలవాలని మా ఉద్దేశం" అని పేర్కొన్నారు. సేవా భారతీ పరివేశాక్ స్వప్న మరియు నిర్వాహకులు లక్ష్మి మాట్లాడుతూ, "సేవా ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చు. విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో సేవా భారతీ నిరంతరం ప్రజలతో కలసి పని చేస్తోంది. ఈ విధంగా విద్యార్థులకు అందించడం ఒక ఆత్మీయ కర్తవ్యంగా భావిస్తున్నాం" అన్నారు. ఆర్పీ గుర్రం తిరుపతమ్మ మాట్లాడుతూ, "ఈ చిన్న సహాయం వల్ల పిల్లల్లో ఆశ, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య మొదటి మెట్టు. ఈ కార్యక్రమం ద్వారా అందరూ ఆదర్శంగా ముందుకు రావాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ ప్రతినిధులు దశపతి రవి అద్దెట్ల నరేష్, సగ్గం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల నెంబర్లకు బిడ్‌లో రూ.5,269, 216 వసూలు

గండిపేట్(క్రైం మిర్రర్): రంగారెడ్డి జిల్లా రవాణా సంస్థ ఆధ్వర్యంలో వివిధ వాహనాల నెంబర్లకు నిర్వహించిన బిడ్‌లో మొత్తం 5,269,216 రూపాయలు వసూలు అయినట్లు అధికారులు తెలిపారు. టిజి07ఆర్9999 నెంబర్‌కు కాన్గరంట్ డెవలపర్స్ రూ. 12,49,999 రూపాయలకు దక్కించుకుంది. టిజి07ఏఏ0009 నెంబర్‌కు రుద్రా ఇన్‌ప్రాస్టక్చర్ 8,50,000 రూపాయలకు కైవసం చేసుకున్నారు. టిజి07ఏఏ0001 నెంబర్‌కు ఫూజీ సాఫ్ట్‌వేర్ సోల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 4,77,000 రూపాయలకు బిడ్‌లో దక్కించుకున్నారు. టిజి07ఏఏ0099 నెంబర్‌ను మంగ్యా జ్యోతి రూ. 2,81,000 రూపాయలకు కైవసం చేసుకున్నారు. టి జి07ఏఏ0006 నెంబర్‌ను మారబోయిన మహేష్‌కుమార్ రూ. 1,99,999 రూపాయలకు దక్కించుకున్నారు. టిజి07ఏఏ0027 నెంబర్‌ను గుర్రం మిథున్‌రెడ్డి 1,32,000 రూపాయలకు కైవసం చేసుకున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార లోపం నివారణకు కృషి



సీడీపీఓ కవిత

**ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం**

**పోషణ విలువలు, తల్లి పాలపై అవగాహన**

**గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్యం కోసం ప్రత్యేక చొరవ**

**మైలార్‌దేవ్‌పల్లిలో పోషణ్ పక్వాడాకు విశేష స్పందన**

**గండిపేట్:(క్రైమ్ మిర్రర్):** గర్భిణులు, బాలింతలు మరియు పిల్లలలో పోషకాహార లోపాన్ని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే లక్ష్యంతో, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్‌లోని శేర్లింగంపల్లి ప్రాజెక్ట్, మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్‌లో పోషణ్ పక్వాడా (పోషణ పక్షం) విజయవంతంగా నిర్వహించబడింది. నేతాజీ నగర్ మరియు శ్రీరామ్ నగర్ అంగన్‌వాడీ కేంద్రాలలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి మరియు మమత ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీడీపీఓ కవిత మరియు సూపర్వైజర్ పద్మజ లబ్ధిదారులకు పోషణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదనపు ఆహారం యొక్క విశిష్టత, తల్లి పాల యొక్క ఆవశ్యకత మరియు రక్తహీనతను నివారించే మార్గాలపై వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కవిత మాట్లాడుతూ, "పౌష్టికాహార లోపం లేని గ్రామం మరియు సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా అంగన్‌వాడీ టీచర్లు సరైన పోషణ, పౌష్టికాహారం మరియు పరిశుభ్రమైన తాగునీటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను లబ్ధిదారులు పూర్తిగా వినియోగించుకునేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము" అని తెలిపారు. సూపర్వైజర్ శ్రీమతి పద్మజ మాట్లాడుతూ, "చిన్నారులు, కిశోర బాలికలు మరియు బాలింతలను పోషకాహార లోపం నుండి విముక్తులను చేసి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడానికి పోషణ్ పక్వాడా ఎంతగానో ఉపయోగపడుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, హెల్పేర్ సిబ్బంది, గర్భిణులు మరియు బాలింతలు పాల్గొన్నారు.

## పాలక ప్రభుత్వాలు ఉపాధి కల్పనలో విఫలమయ్యాయి

**ఉపాధి లేక యువత చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారు**

**డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి: ఆనగంటి వెంకటేష్**

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి: గడ్డం వెంకటేష్**



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా యువత డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ లకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువ చైతన్య సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ లు పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు నిరుద్యోగాన్ని రూపుమాపాలని ఏడు రోజులపాటు సాగుతున్న డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర రెండవ రోజు మంగళవారం పంతంగి గ్రామం నుండి ప్రారంభించడం జరిగిందని అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు డ్రగ్స్, గంజాయిని నివారించడంలో, ఆన్లైన్ బెట్టింగులను రద్దు చేయడంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో చిన్న చూపు చూస్తున్నారు అని అన్నారు. అప్పుడప్పుడు నివారణ చర్యలు తప్ప దీర్ఘకాలిక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అనేక మంది యువత ఉపాధి అవకాశాలు లేక, ఉద్యోగాలు లేక గ్రామాలలో ఆన్లైన్ బెట్టింగులకు, డ్రగ్స్, గంజాయి కి అలవాటు పడి వారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని కుటుంబాలకు భారంగా మారుతున్నారని ప్రభుత్వాలు చేయవలసిన పనిని డివైఎఫ్ఐ చేస్తుందని అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు కూడా గంజాయి, డ్రగ్స్ పాకి

## పోలవరంలో నేడు కేంద్రబృందం పర్యటన

### దయాఫ్రమ్ వాల్ నాణ్యతను పరిశీలించనున్న నిపుణులు

**ఏలూరు,(క్రైమ్ మిర్రర్):** నేటినుంచి పోలవరంలో కేంద్ర నిపుణుల బృందం పర్యటించనుంది. గ్యాప్-1, గ్యాప్-2 ప్రాంతాల్లో నిర్మిస్తున్న దయాఫ్రమ్ వాల్ పనుల నాణ్యత ఈ బృందం పరిశీలించనుంది. అల్లూరి జిల్లా దండంగి గ్రామం వద్ద స్పిల్‌వే సమీపంలో ఉంచిన మట్టి నిల్వల నుంచి శాంపిల్స్ సైతం సేకరించనున్నారు. ఈ బృందంలో కేంద్ర మెటీరియల్ అండ్ సాయిల్ రిసెర్చ్ సెంటర్ నిపుణులు బి.సిద్ధార్థ్ హెడావో,



సైంటిస్టు, ఏఆర్వో విపుల్ కుమార్ గుప్తాలు ఉన్నారు. త్వరలోనే మరోసారి ప్రాజెక్టు ప్రాంతంలో విదేశీ నిపుణుల బృందం కూడ పర్యటనకు రానుంది. అయితే, పోలవరం పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే కొత్తగా నిర్మిస్తున్న దయాఫ్రం వాల్ నిర్మాణ పనులను కాంట్రాక్టు సంస్థలు వేగవంతం చేశాయి. గ్యాప్-1, గ్యాప్-2 ప్రాంతాల్లో నిర్మిస్తున్న దయాఫ్రమ్ వాల్ నిర్మాణంలో తీసుకుంటు-న్న జాగ్రత్తలను కేంద్ర నిపుణుల బృందానికి వివరించనున్నారు. తన హాయంలోనే ఈ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ప్రాజెక్టు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

### మండుటెండలతో అధిక వాడకం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఎపిలో ఇటీవల విద్యుత్ కోతల కారణంగా ఉత్పత్తి కూడా తగ్గడంతో సరఫరాలో తీవ్రిబ్బందులు తప్పడం లేదు. నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సదరన్ డిస్కం పరిధిలోని జిల్లాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. గతేడాది మార్చితో పోల్చుకుంటే ఈ ఏడాది మార్చిలో యూనిట్లు అధికంగా వినియోగించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగు తూ వచ్చాయి. మార్చిలో గణనీయంగగా పెరిగిన ఎండలతో ఇనియోగం ఆ మేరకు పెరిగింది. దీంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెంచారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే పనిలో ఉన్నారు. కోతలతో పాటు వినియోగం తగ్గగించాలని సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగినందున గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచకపోతే సరఫరాలో ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంతగా వినియోగంలేదని విద్యుత్‌శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, సరఫరా బాగానే ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను తగినంతగా పెంచుకోకుంటే అవి తరచూ పేలిపోయే



ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర వేడి కొనసాగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడానికే భయపడుతున్నారు. కోస్తా, రాయలసీమల్లో పలు చోట్ల 40 డిగ్రీలకు చేరువవుతోంది. మరో రెండుమూడు రోజులు ఎండ తీవ్రత పెరగనుందని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పుడే ఇలా ఉంటే ఇక మే నెలలో ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ రోడ్లపై జనసంచారం కనిపించట్లేదు. భూగర్భజలాలు అడుగంటడం, భూతాపం పెరిగిపోవడంతో మంచినీటిసమస్య కూడా అధికం అవుతున్నది. బోర్లువేసి నీటిసమస్య కొంత తగ్గించాలని భావించినా ఎంత లోతుకు తవ్వినా నీళ్లు రాని పరిస్థితులు దాపురించాయి. వేసవి తాపంనుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వాలపరంగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. రాష్ట్రంలోని జలాశయాల్లో కూడా నీటివనరులు వేసవి తాపానికి ఆవిరి అవుతున్నాయి. మండుతున్న ఎండలు అటు శారీరక అస్వస్థతలు పెంచడంతో పాటు ప్రజల దాహార్తిని కూడా పెంచుతున్నాయి. ఉష్ణోగ్రతకు పక్షులు, పశువులు అసువులు బాస్తున్నాయి. ఉదయం పదిగంటలు దాటినప్పటినుంచీ రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉష్ణోగ్రత ప్రభావం, వడగాడ్పులు తీవ్రతరం కావడంతో రాష్ట్రంలో రేడియేషన్ ప్రభావం కూడా పెరుగుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నిర్దోషి అయితే కాకాణి ఎందుకు పారిపోయినట్లు?

### మోహిల్ ఛోక్సీని మించిన మోసగాడు కాకాణి

### మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్




**నెల్లూరు,(క్రైమ్ మిర్రర్):** మాజీ మంత్రి కాకణి గోవర్ధన్ రెడ్డి మోసాలకు వ్యతిరేకంగా పోరాడిన తనపై అక్రమ కేసులు పెట్టించారని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. తాను నిర్థోషినని చెప్పుకునే కాకణి నెల్లూరు నుంచి ఎందుకు పారిపోయారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. కరోనా ఆనందయ్య మందు కేసులో మంగళవారం నెల్లూరు రైల్వే కోర్టుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. నర్మదా రెడ్డి ఆనందయ్య మందును ఆన్‌లైన్లో అమ్మకాలు పెట్టారని చెప్పారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాకణి లాంటి పనికిమాలిన వ్యక్తులను మంత్రులుగా, జిల్లా అధ్యక్షుడిగా జగన్ చేశారని మండిపడ్డారు. వైఎస్ భారతి గురించి మాట్లాడిన టీడీపీ నాయకులను పార్టీ నుంచి తీసేసిన నేత చంద్రబాబు అని చెప్పారు. వల్లభనేని వంశీ, కాకణి లాంటి నేతలు ఇళ్లల్లో ఆడవాళ్లను తిడితే జగన్ అసెంబ్లీలో నవ్వుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెహుల్ చొక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మోసగాడు, బాంబు బ్లాస్టింగ్ కేసులో ఉన్నా వారిని సైతం పోలీసులు పట్టుకున్నారని.. కానీ కాకణి మాత్రం పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారంటే అంతకుమించిన ఘనుడు కాకణి అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాకణి తన మీద 17 కేసులు పెట్టించారని అన్నారు. తాను కాకణిపై చేస్తున్న విమర్శలకు తనను, తన తల్లిదండ్రులను సైతం అసభ్యంగా తిట్టారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను కాకాని తిట్టించిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే భాషా, ఎమ్మెల్సీలను ఇలానే తిట్టిస్తాను బరిస్తారా అని ప్రశ్నించారు. పట్టపగలు అనుమతులు లేకుండా క్వాడ్జిని కాకణి దోచుకున్నారని ఆరోపించారు. రౌడీలు, హిజ్రాలను పంపి తనను బద్నామ్ చేయాలని చూశారని అన్నారు. అలాంటి వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా పెట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచించాలని అన్నారు. తప్పుచేసిన కాకణి పోలీసులకు దొరకకుండా పారిపోయి తిరుగుతున్నారని ఆరోపించారు. మీడియా ముందు మాట్లాడే వైసీపీ నేతలు.. కాకణి తప్పు చేయకపోతే పోలీసులకు అప్పగించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ విసిరారు. కాకణి చేసిన పాపాలకు తానే అనుభవిస్తున్నాడని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తన మీద కాకణి తప్పుడు కేసులు పెడితే పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు సహకరించానని తెలిపారు. కాకాణి, వంశీ వంటి నేతలను జగన్ అదుపు చేయలేదని.. అందుకే వైసీపీ 11 సీట్లకు మాత్రమే పరిమితమైందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 61వేల టన్నుల క్వార్ట్జ్ అక్రమంగా తవ్వేశారని 2003లోనే మైనింగ్ అధికారులు ఫిర్యాదు చేశారని.. అప్పట్లో పోలీసులు పట్టించుకోలేదన్నారు. నేదురుమల్లి, ఆనం బ్రదర్స్‌తో తాను ధీటు-గా పోరాడానని గుర్తుచేశారు. ఎన్నడూ లేని విధంగా కాకాణి తనపై 17 అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### తెలుగు విద్యార్థిని పరిస్థితి విషమం

**గుంటూరు,(క్రైమ్ మిర్రర్):** అమెరికా టెక్సాస్‌లోని డెంటన్ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థినిలు తీవ్రంగా గాయపడగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన గత శనివారం తెల్లవారుజామున జరిగింది. ఎన్.బోనీ బ్రే స్ట్రీ డబ్ల్యు. యూనివర్సిటీ డ్రైవ్ సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన దీప్తి వంగవోలు, ఆమె స్నేహితురాలు కలిసి గత శనివారం తెల్లవారుజామున కాలినడకన ఇంటికి చేరుకోబోతుండగా, వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం వారిద్దరినీ ఢీకొట్టింది. వెంటనే ఆ వాహనం డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. దీప్తి తలకు లోతైన గాయం అయిందని, ఆమెకు శస్త్ర చికిత్స జరుగుతోందని స్థానిక మీడియా తెలిపింది. మరో విద్యార్థిని కూడా తీవ్రంగా గాయపడిందని అయితే ఆమెకు ప్రాణాపాయం లేదని అమెరికా మీడియా నివేదికలు తెలిపాయి. డెంటన్ పోలీసులు ఈ హిట్ అండ్ రన్ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

### డబ్బుల కోసం పోలీసుల వేధింపులు

### రౌడీషీటర్ ఆత్మహత్యాయత్నం

**పల్నాడు,(క్రైమ్ మిర్రర్):** పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో దారుణం చోటు చేసుకుంది. పోలీసుల వేదింపులు తాళలేక రౌడీ షీటర్ ఖాసీ సైదా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఓ కేసులో సత్తెనపల్లి టౌన్ సీఐ బ్రహ్మయ్య, రైటర్ రవీంద్ర మామూళ్లు డిమాండ్ చేశారని రౌడీ షీటర్ ఆరోపించారు. సత్తెనపల్లి మండలం పాకాలపాడు దగ్గర ఆత్మహత్యా యత్నంకు పాల్పడ్డాడు. ప్రస్తుతం బాధితుడు సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనకు సంబంధించి రౌడీ షీటర్, పోలీస్ స్టేషన్ రైటర్ రవీంద్ర మధ్య జరిగిన ఫోన్ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బాధితుడు ఖాసీ సైదా వడ్డీకి తెచ్చి డబ్బులు ఇవ్వాలని ఫోన్ లో రైటర్ రవీద్ర డిమాండ్ చేశారు. గతంలో రౌడీ షీటర్ పై నమోదు అయినా ఎస్సీ, ఎస్టీ కేసు కొట్టి వేయాలంటే డబ్బులు ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. ఇక, ఈ ఘటనకు సంబంధించి వివాదం చెలరేగడంతో ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు.

## టిటిడి గోశాలపై అసత్య ఆరోపణలు

### మాజీ ఛైర్మన్ భూమనపై చర్యలు

### ఎస్పీకి ఫిర్యాదు చేసిన బోర్డు సభ్యుడు భాను

**తిరుపతి,(క్రైమ్ మిర్రర్):** వైసీపీ నేత, టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధికారులు చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఎస్వీ గోశాలలో గోవులు మృతి చెందాయని అసత్య ప్రచారాలపై భూమనపై ధర్మకర్తల మండలి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు ఫిర్యాదు చేశారు. ఎస్వీ గోశాలలో 100 గోవులు మరణించాయని, పవిత్రమైన గోశాలను గోవధ శాలగా మార్చారంటూ కరుణాకర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని భాను ప్రకాష్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి నిరాధార ఆరోపణలు చేసిన భూమన కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలిసులను లిఖితపూర్వకంగా కోరారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా భూమన కరుణాకర్ రెడ్డి వ్యవహరించారని భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఎస్వీ గోశాలపై అసత్య, అబద్ధపు ప్రచారాన్ని చేశారు.. కరుణాకర్ రెడ్డి దృష్టికి లోపం ఉంది ఏమో.. ఇష్టం వచ్చినట్లుగా అసత్య ప్రచారం చేస్తున్నారు.. నోరు ఉంది కదాని ఇష్టం వచ్చినట్లు- మాట్లాడారు.. నిరాధార ఆరోపణలు చేసిన భూమనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయామని కోరాం.. కరుణాకర్ రెడ్డి చైర్మన్ గా ఉన్నప్పుడు పెద్ద సంఖ్యలో గోవులు చనిపోయాయి.. గతంలో మేము వైసీపీ హాయంలో జరిగిన అక్రమాలపై ఆధారాలతో బయట



పెట్టామని తేల్చి చెప్పారు. వైసీపీ హాయంలో పురుగులు పట్టిన ఆహారాన్ని గోవులకు పెట్టారని భాను ప్రకాష్ రెడ్డి ఆరోపించారు.అలాగే టిటిడిలో జరుగుతున్న అక్రమాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోంది అని భాను ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు వైసీపీ చేసినా అక్రమాల అన్నిటి పైనా చర్యలు తీసుకుంటుందన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి ఒక్కడే కాదు.. అందరి అవినీతిని బయటకు తీస్తానని చెప్పుకొచ్చారు. తాను స్థానికుడిని కావడంతో టిటిడి కన్నా తనవద్దే ఎక్కువ సమాచారం ఉంటుంది.. భవిష్యత్తులో టీటీడీపై ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య ప్రచారాలు చేసినా, మాట్లాడినా ఏ స్దాయి వ్యక్తి పైనా అయినా సరే కఠినమైన చర్యలు తీసుకుంటాం.. ఆ దిశగా బోర్డులో నిర్ణయం తీసుకుంటామని భాను ప్రకాష్ రెడ్డి వెల్లడించారు.

## నిబంధనలను ఉల్లంఘించే మిల్లర్లను ఉపేక్షించం

(మొదటి పేజీ తరువాయి)

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** రైతుకు కష్టం.. నష్టం కలిగితే సహించేది లేదని.. నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

వివిధ మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు- ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు



తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీ-ఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు.ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్య మైనందున ఈ-పంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాల వర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుందనే ఉద్దేశంతో త్వరత్వరగా మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు.

## హార్వర్డ్ వర్సిటీకి ట్రంప్ షాక్

### 200 కోట్ల డాలర్ల నిధులు నిలిపివేత

**న్యూయార్క్,(క్రైమ్ మిర్రర్):** అమెరికాలోని ట్రంప్ సర్కారు.. కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. హార్వర్డ్ యూనివర్సిటీకి సుమారు రెండు వందల కోట్ల డాలర్ల నిధుల్ని ఆపేసింది. ఆ మొత్తం నిధుల్ని సీజ్ చేసినట్లు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది.శ్వేతసౌధం విధించిన డిమాండ్లను యూనివర్సిటీ అంగీకరించలేదన్న కారణంతో ఆ వర్సిటీకి అందాల్సిన నిధుల్ని నిలిపివేశారు. వారం క్రితం హార్వర్డ్ వర్సిటీకి కొన్ని డిమాండ్ల జాబితాను వైట్‌హౌజ్ పంపింది. క్యాంపస్‌లలో యూద వ్యతిరేక విధానాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని శ్వేత సౌధం కోరింది. దీనిలో భాగంగా వర్సిటీ- పరిపాలనా మార్పులు చేయాలని సూచించింది. సిబ్బందిని అద్దె తీసుకునే విధానం, అడ్మిషన్ల ప్రక్రియలో మార్పులు చేయాలని వైట్‌హౌజ్ కోరింది. కానీ ట్రంప్ సర్కారు చేసిన అభ్యర్థనను హార్వర్డ్ యూనివర్సిటీ- తిరస్కరించింది. తమపై ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని హార్వర్డ్ వర్సిటీ ఓ ప్రకటనలో తెలిపింది. విధానాలను మార్చుకోవాలని ట్రంప్ సర్కారు చేసిన సూచనను వ్యతిరేకించిన తొలి వర్సిటీగా హార్వర్డ్



నిలిచింది. యూద విద్యార్థులకు రక్షణ కల్పించడంలో ప్రఖ్యాత యూనివర్సిటీలన్నీ విఫలం అవుతున్నాయని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. గాజా యుద్ధం , ఇజ్రాయిల్‌కు మద్దతు ఇవ్వడం వంటి అంశాల నేపథ్యంలో అమెరికాలోని వర్సిటీల్లో ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం చేసిన డిమాండ్లకు తలొగ్గడం లేదని హార్వర్డ్ వర్సిటీ ప్రెసిడెంట్ అలన్ గార్బర్ ఓ లేఖలో తెలిపారు. డిమాండ్ల అంగీకరించకుంటే ఆర్థిక సాయం అందదని ప్రభుత్వం హెచ్చరించిందని ఆయన చెప్పారు.



# ఇరు కనులు కలిసి మురిసే..

రాజేంద్రప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో రూపేష్, ఆకాంక్షసింగ్ జంటగా నటించిన చిత్రం 'షష్టిపూర్తి'. పవన్‌ప్రభ దర్శకుడు. ఈ చిత్రానికి మ్యూజిక్ మేస్ట్రో ఇళయరాజా సంగీతాన్నందిస్తున్నారు. శుక్రవారం ఈ సినిమాలోని రెండో గీతాన్ని హీరో రవితేజ విడుదల చేశారు. 'ఇరు కనులు కలిసి మురిసె, మొదటి చూపులో, తొలి పిలుపు తగిలి మెరుపు మెరిసే మనసు నింగిలో..' అంటూ మనసును ఆకట్టుకునే భావాలతో ఈ పాట సాగింది. ఇళయరాజా బాణీకి గీత రచయిత రెహమాన్ సాహిత్యాన్నందించారు. ఎస్పీ చరణ్, విభావరి ఆలపించారు. కథానుగుణంగా వచ్చే చక్కటి యుగళగీతమిదని, రాజమండ్రి పరిసర ప్రాంతాల్లోని సుందర లొకేషన్లలో చిత్రీకరించామని, తోట తరణి కళా దర్శకత్వం ఈ పాటకు కొత్తందాన్ని తీసుకొచ్చిందని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాత: రూపేష్, స్క్రీన్‌ప్లే, సంభాషణలు, దర్శకత్వం: పవన్‌చంద్ర.



# హీరోయిన్ గా అలా.. ఐటమ్ సాంగ్ చేస్తే మాత్రం

ప్రస్తుతం చాలామంది హీరోయిన్ల కెరీర్ మహా అయితే రెండు మూడేళ్లు అన్నట్లే సాగుతోంది. మిల్కీ బ్యూటీ తమన్నా మాత్రం దాదాపు 20 ఏళ్లకు పైనే ఇండస్ట్రీలో కొనసాగుతోంది. ఇప్పటికీ హీరోయిన్, ఐటమ్ సాంగ్స్ చేస్తూ ట్రెండ్ ఫాలో అవుతోంది. కొన్నాళ్ల ముందు వరకు తమన్నా అంటే హీరోయిన్ మాత్రమే. కానీ రీసెంట్ టైంలో అప్పుడప్పుడు ఐటమ్ సాంగ్స్ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తోంది. దానికి తోడు ఈమె చేస్తున్న పాటలు యూట్యూబ్ లో తెగ వైరల్ అవుతున్నాయి. గతేడాది 'స్త్రీ 2' మూవీలో 'ఆజ్ కీ రాత్' పాట అయితే ఓ ఊపు ఊపేసింది. ఇప్పుడు 'నషా' అనే మరో సాంగ్ తో వచ్చేసింది. రైడ్ 2 సినిమాలోనిది ఈ గీతం. హీరోయిన్ గా చేస్తే రూ.4-5 కోట్లు తీసుకునే తమన్నా.. ఐటమ్ సాంగ్ కి కూడా రూ.1 కోటికి పైనే పారితోషికం అందుకుంటోందట. నషా పాటకు కూడా అలానే తీసుకుందని టాక్. ఏదేమైనా హీరోయిన్ గా చేస్తూ మరోవైపు ఐటమ్ సాంగ్స్ చేస్తూ 35 ఏళ్ల వయసులోనూ ఫుల్ ఎంటర్ టైన్ చేస్తోంది. ఇకపోతే ఈమె ప్రధాన పాత్రలో నటించిన ఓదెల 2 అనే తెలుగు సినిమా.. ఈ నెల 18న థియేటర్లలోకి రాబోతుంది. ఇందులో శివశక్తిగా కనిపించనుండటం విశేషం.

# ప్రభాస్ అభిమానులకి పూనకాలు తెప్పించే న్యూస్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్నాడు. ప్రభాస్ నటిస్తున్న స్పిరిట్ సినిమా కోసం అయితే ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాని యానిమల్, అర్జున్ రెడ్డి చిత్రాలకి దర్శకత్వం వహించిన సందీప్ రెడ్డి తెరకెక్కించనున్నాడు. స్క్రిప్ట్ దశలో ఉన్న ఈ సినిమా అప్డేట్ గురించి చాలాకాలంగా ప్రభాస్ అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో సినిమా గురించి రోజుకో ఇంట్రెస్టింగ్ వార్త నెట్టింట హల్చల్ చేస్తుంది. ఫిల్మ్ నగర్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ మూవీ షూటింగ్ అక్టోబర్ నెలలో స్టార్ట్ కాబోతోందని, ఇందులో ప్రభాస్ ఎలాంటి డూప్స్ లేకుండా స్టంట్స్ చేస్తాడని సమాచారం. ప్రస్తుతం 'స్పిరిట్' సినిమా కోసం నటీనటుల సెలక్షన్ జరుగుతున్నట్టుగా తెలుస్తుంది.ఇది పూర్తి కాగానే, సందీప్ రెడ్డి వంగా అక్టోబర్ నెలలో 'స్పిరిట్' సినిమాను ప్రారంభించాలని చూస్తున్నట్లు తెలుస్తుంది. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీ రూపొందనుందని అంటున్నారు. ఈ సినిమా స్క్రిప్ట్ రాయడానికి ఊహించిన దానికంటే ఎక్కువ సమయం పట్టడంతో షూటింగ్ ఆలస్యం అయింది. 'స్పిరిట్' సాధారణ పోలీసు థ్రిల్లర్ కాదు, ఈ మూవీతో వంగా కాప్ డ్రామాలలోనే సరికొత్త ట్రెండ్ సెట్ చేయనున్నాడని సమాచారం. 'స్పిరిట్' సినిమా షూటింగ్ షురూ చేసే ముందు ప్రభాస్ తన ప్రస్తుత ప్రాజెక్టులు 'ది రాజా సాబ్', 'ఫౌజీ'లను పూర్తి చేయనున్నారట. ఆ తర్వాతే రెబల్ స్టార్ స్పిరిట్ చిత్రంపై ఎక్కువగా ఫోకస్ పెట్టనున్నారట. ఈ మూవీ కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్టు తెలుస్తుంది. ఈ సినిమా కోసం ప్రభాస్ తన బాడీ ట్రాన్స్‌ఫర్‌మేషన్ కూడా చేసుకోనున్నారని సమాచారం. అయితే ప్రభాస్ గత సినిమాలలో డూప్స్ ఎక్కువగా స్టంట్స్ చేసేవారట. కాని 'స్పిరిట్'లోని చాలా స్టంట్స్‌ను ప్రభాస్ చేత చేయించాలనేది దర్శకుడి ఆలోచన అని తెలుస్తుంది.. ప్రభాస్‌ని మోస్ట్ వయొలెంట్ రోల్‌లో చూడాలనుకునే ఫ్యాన్స్‌కి ఈ సినిమమాతో ఆకలి తీరడం ఖాయం అంటున్నారు.






# నేను దెయ్యాన్ని కాదు.. భయపడకండి..

పానిండియా స్థాయిలో సూపర్‌స్టార్‌డమ్‌ని ఎంజాయ్ చేస్తున్నది కన్నడ భామ రష్మిక మందన్నా. ప్రస్తుతం ఆమె చేతిలో అరడజనుకు పైగా సినిమాలున్నాయి. ఆచితూచి సినిమాలను ఎంచుకుంటూ అన్నీ భాషలనూ కవర్ చేసేస్తున్నది రష్మిక. ఆమె సినిమాల జాబితాను పరిశీలిస్తే.. వాటిలో ఆసక్తికరమైన సినిమా ఒకటుంది. ఆ సినిమానే 'థామా'. రష్మిక నటిస్తున్న తొలి హారర్ కామెడీ సినిమా ఇది. ఆదిత్య సర్పోత్దార్ దర్శకుడు. దినేష్ విజన్ హారర్ ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సినిమా ఇది. ఈ సినిమాలో రష్మిక పాత్ర గురించి బాలీవుడ్ మీడియాలో ఆసక్తికరమైన కథనాలు వినిపిస్తున్నాయి. ఇందులో ఆమె పాత్ర ఏ రీతిలో ఉంటుంది? ఆహార్యం ఎలా ఉంటుంది? అనే విషయాలపై చర్చలు నడుస్తున్నాయి. రష్మిక రిస్క్ తీసుకుంటుందా? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తన తాజా ఇంటర్వ్యూలో 'థామా'లోని తన పాత్ర గురించి మాట్లాడింది రష్మిక. 'రీసెంట్‌గా నైట్ షూట్ సన్నివేశాల్లో నటించాను. నా కెరీర్‌లో ఈ తరహా సినిమా చేయడం ప్రథమం. ఇందులో దెయ్యాన్ని నేనేనంటూ చాలామంది విడుదలకు ముందే భయపడుతున్నారు. కథనాలు కూడా వచ్చేస్తున్నాయ్. ఇందులో నేను భయపడేదాన్నే కానీ, భయపెట్టేదాన్ని కాదు.' అంటూ అందంగా నవ్వేసింది రష్మిక.

# ఎక్కడికి వెళ్లినా రామ్ చరణ్ తన వెంట కుక్కర్‌ని తీసుకెళతాడా..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ సినిమాతో గ్లోబల్ ఇమేజ్ అంది పుచ్చుకున్నాడు. ఈ చిత్రం తర్వాత గేమ్ ఛేంజర్ చేయగా, అది నిరాశ పరిచింది. ఇప్పుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే చిత్రం చేస్తున్నాడు. ఈ సినిమా రామ్ చరణ్‌కి పెద్ద హిట్ ఇస్తుందని అంటున్నారు. ఇటీవల గ్లింప్స్ విడుదల కాగా, ఇది మూవీపై భారీ అంచనాలే పెంచేసింది. ఇక ఇదిలా ఉంటే రామ్ చరణ్‌కి సంబంధించి కొన్ని విషయాలు సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేస్తుంటాయి. అవి ప్రేక్షకులకి కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటాయి. తాజాగా చెర్రీకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. రామ్ చరణ్ షూటింగ్స్ కోసం దేశ విదేశాలు ప్రయాణం చేస్తూ ఉంటారు. అయితే ఆ సమయంలో తనతో పాటు కుక్కర్‌ని కూడా తీసుకెళతాడట. అదేంటి కుక్కర్‌ని తీసుకెళ్లడమేంటని మీకు కాస్త విచిత్రంగా అనిపించిన ఇది నిజం. ఇంత పెద్ద హీరో కదా కుక్కర్‌ను వెంట తీసుకెళ్లడం ఏంటి? కావాలంటే ఓ స్టార్ చెఫ్‌ను పెట్టుకోవచ్చు కదా అని చాలా మందికి డౌట్ రావచ్చు. దాని వెనక ఓ ఇంట్రెస్టింగ్ స్టోరీ ఉంది. రామ్ చరణ్ ఎక్కువగా ఇంట్లో వండిన ఆహారాన్ని ఇష్టపడతాడు. ప్రపంచంలో ఏ మూలన ఉన్నా సరే ఒక్క పూట అయినా తను ఇంటి భోజనం తినాల్సిందేనట. లేదంటే ఫుడ్ విషయంలో కాస్త ఇబ్బంది పడతాడట. అందుకే ఆయన సమస్యను తీర్చడానికి మెగా అత్తాకోడళ్ళు ఈ కుక్కర్ ప్లాన్ కనిపెట్టారట. తన తల్లి సురేఖ తయారు చేసిన ఇన్స్టంట్ మిక్స్‌తో కుక్కర్‌లో హోమ్ ఫుడ్ ప్రిపేర్ చేసుకుంటాడట రామ్ చరణ్. అయితే రామ్ చరణ్ కోసమే సురేఖ ఇన్స్టంట్ మిక్స్‌లను తయారు చేయడం మొదలు పెట్టిందట. ఆ ఆలోచనతోనే 'అత్తమ్మాస్ కిచెన్' బిజినెస్‌ను స్టార్ట్ చేయడానికి నాంది పలికింది అని ఉపాసన ఓ ఇంటర్వ్యూలో తెలియజేసింది. ఇంటికి దూరంగా ఉన్నప్పుడు హోమ్ ఫుడ్ కోసం ఎంతో మంది ఆరాపటడుతుంటారు. ఎన్నో ఇబ్బందులని కూడా ఫేస్ చేస్తూ ఉంటారు. కొన్ని రోజులు పొరుగింటి పుల్లకూర బాగానే ఉన్నా తర్వాత మొహం కొట్టేస్తుంది. అలాంటి వారి కోసమే 'అత్తమ్మాస్ కిచెన్' ను స్టార్ట్ చేశారు సురేఖ, ఉపాసన.



# నాని సినిమా.. పిల్లలకు నో ఎంట్రీ!

నాని అంటే కుర్రాళ్ల దగ్గర నుంచి ఫ్యామిలీస్ వరకు నచ్చే హీరో. కానీ గత కొన్నాళ్ల నుంచి ట్రెండ్ కి తగ్గట్లు తను కూడా మారుతున్నాడు. యాక్షన్ మూవీస్ చేస్తూ వస్తున్నాడు. ఇతడు హీరోగా నటించిన లేటెస్ట్ మూవీకి తాజాగా సెన్సార్ జరగ్గా.. పిల్లలు, సున్నిత మనస్కులకు నో ఎంట్రీ అనే టాక్ వినిపిస్తోంది. చాన్నాళ్ల క్రితమే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన నాని.. హిట్ 3(Hit 3 Movie) గురించి హింట్ ఇచ్చేశాడు. యాక్షన్ గట్టిగా ఉంటుందని, కచ్చితంగా పిల్లలు చూడకూడదని అన్నాడు. ఇప్పుడు అదే జరిగింది. సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకు ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. అంటే 18 ఏళ్లు నిండిన వాళ్లు మాత్రమే ఈ మూవీ చూసేందుకు అర్హులు. మరోవైపు గతకొన్నాళ్ల క్రితం రిలీజై టీజర్(Hit 3 Teaser) కూడా రక్తపాతం అనేలా ఉంది. దీంతో మూవీ ఎలా ఉండబోతుందోనని ఫ్యాన్స్ అనుకున్నారు. అయితే సినిమాలోనూ అలాంటి సీన్లు చాలానే ఉన్నాయని, సెన్సార్ వాటిని బ్లర్ చేయమని ఆదేశించిందని తెలుస్తోంది. బూతులు కూడా ఉన్నాయని అందుకే ఏ సర్టిఫికెట్ ఇచ్చారని తెలుస్తోంది. నాని పోలీస్ గా నటించిన ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకుడు. శ్రీనిధి శెట్టి హీరోయిన్. మే 1న థియేట్రికల్ రిలీజ్. కానీ మూడు వారాల ముందే సెన్సార్ చేయించేశారు. సోమవారం ఉదయం ట్రైలర్ రిలీజ్ చేస్తారు. అలా ప్రమోషన్స్ షురూ చేస్తారనమాట.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.